


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 65 | ది. 10-6-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 65 | Date : 10-6-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |








నిరంతరం ప్రజాసేవకు, దేశ శ్రేయస్సుకు తన జీవితాన్ని అంకితం చేస్తూ, సేవయే పరమావధిగా సాగుతున్న సేవాతత్పరుడు **శ్రీ నరేంద్ర మోదీ** గారి నాయకత్వంలో భారత్ సాధిస్తున్న అద్భుత ప్రగతిని చూసి నేడు యావత్ భారతావని గర్వంగా నినదిస్తోంది...

## 12 సంవత్సరాల విశ్వాసం, వికాసం, ప్రజా సంక్షేమం

### పేదల సంక్షేమానికి పెద్దపీట

- 81 కోట్లకు పైగా ప్రజలకు ప్రతి నెలా ఉచిత రేషన్ సరఫరా
- 4 కోట్లకు పైగా పీఎం ఆవాస్ గృహాల నిర్మాణంతో పేదలకు సొంతింటి కల సాకారం
- 10.5 కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లతో పొగరహిత వంటిళ్లు
- 12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణంతో మెరుగైన సామాజిక జీవన ప్రమాణాలు

### యువతకు అపార అవకాశాలు

- దాదాపు 2 కోట్ల మంది యువతకు నైపుణ్య శిక్షణ
- ముద్ర పథకం ద్వారా ₹40 లక్షల కోట్లకు పైగా రుణ సహాయం
- దేశవ్యాప్తంగా 2.2 లక్షలకు పైగా స్టార్టప్స్
- కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం, 10,000కు పైగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు

### అన్నదాత అభ్యున్నతి

- పీఎం-కిసాన్ పథకం ద్వారా ₹4.3 లక్షల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ
- 4 కోట్లకు పైగా రైతులకు ₹2 లక్షల కోట్ల విలువైన పంట బీమా రక్షణ
- కనీస మద్దతు ధర పై ₹26 లక్షల కోట్లకు పైగా విలువైన పంటల కొనుగోలుతో రైతుకు గిట్టుబాటు ధర
- 8 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరుతో సులభంగా రుణ సౌకర్యం

### మహిళా సాధికారత

- 32 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన
- మహిళలకు సాయుధ దళాల్లో శాశ్వత ప్రాతిపదికన నియామకాలు
- 'లఖ్‌పతి దీదీ'లైన 3 కోట్ల మంది మహిళలు
- 91 లక్షలకు పైగా స్వయం సహాయక సంఘాల ద్వారా 10 కోట్ల గ్రామీణ మహిళలకు ఆర్థిక, సామాజిక సాధికారత

### ఆరోగ్య భద్రత

- 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ₹5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స
- ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి ఉచిత ఆరోగ్య బీమా భరోసా
- దేశవ్యాప్తంగా 19,000కు పైగా జన ఔషధి కేంద్రాలు, 90% వరకు తగ్గింపు ధరలకు నాణ్యమైన మందులు

### మధ్యతరగతి అభ్యున్నతి

- ₹12.75 లక్షల వరకు వార్షిక ఆదాయంపై పన్ను మినహాయింపు
- ఉడాన్ పథకం ద్వారా 1.6 కోట్లకు పైగా ప్రయాణికులకు అందుబాటు ధరల్లో విమాన ప్రయాణం
- ఎంబీబీఎస్ సీట్లలో 151 శాతం భారీ వృద్ధి.. ప్రస్తుతం అందుబాటులో దాదాపు 1.3 లక్షల సీట్లు

### దేశ నిర్మాణం

- 26 నగరాల్లో 1,100 కిలోమీటర్లకు పైగా విస్తరించిన మెట్రో రైలు నెట్‌వర్క్
- దేశవ్యాప్తంగా ప్రయాణిస్తున్న 164 వందే భారత్ రైళ్లు
- అటల్ సేతు, సుదర్శన్ సేతు, చినాబ్ రైల్వే వంతెన, బోగీబీల్ వంతెన, పంబన్ సముద్ర వంతెన వంటి మహత్తర మౌలిక సదుపాయాల నిర్మాణం
- 74 నుంచి 164కు పెరిగిన విమానాశ్రయాల సంఖ్య

### దేశ ప్రయోజనాలే ప్రథమం

- రికార్డు స్థాయిలో దాదాపు ₹38,400 కోట్ల విలువైన రక్షణ ఎగుమతులు
- సాకారమైన నక్సల్స్ రహిత భారతదేశం, ఉగ్రవాదంపై ఉక్కుపాదం
- వలసవాద మనస్తత్వం నుంచి విముక్తి - 'కర్తవ్య పథ్'గా మారిన రాజ్‌పథ్. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిని ప్రతిబింబించేలా భారత నౌకాదళానికి నూతన చిహ్నం

### వారసత్వం - వికాసం

- అయోధ్యలో శ్రీ రామునికి భవ్య మందిర నిర్మాణం
- కాశీ విశ్వనాథ్ ధామ్, మహాకాళ్ మహాలోక్, కేదార్‌నాథ్ ధామ్‌ల పునరుద్ధరణ, సమగ్ర అభివృద్ధి, ఆధునికీకరణ



జారీ చేసిన వారు : సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకో



**గన్నవరం,జూన్ 9 (వార్తాప్రభ) :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం గన్నవరం మండల పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరంతరం ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపడాన్ని నిరసిస్తూ మంగళవారం గన్నవరం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "కేంద్రం కార్పొరేట్లకు దోసిపెడుతూ ప్రజలపై భారాలు వేస్తుతోందని దాన్ని బలపరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ వైఖరి ప్రమాదకరం అని అన్నారు. సీపీఐ ఏరియా కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి మాట్లాడుతూ, "డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రజలపై రెట్టింపు భారాలు వేయడమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తోంది. దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కైలే ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు, మిరప నాగేశ్వరావు, గన్నవరం మాజీ ఉపసర్పంచ్ పటాన్ సర్దార్ జి ఉదయ్, సీపీఐ నాయకులు ముక్కామల ఉమా మహేశ్వరరావు, కె. విజయరావు, నూతక్కి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో వున్న కాకాని లక్ష్మి నీ పరామర్శించిన టీడీపీ నేత



**పెనుగంచిప్రోలు,జూన్ 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రులు కాకాని వెంకటేశ్వరరావు తల్లి కాకాని లక్ష్మి నీ టిడిపి నేత తొండపు దశరథ జనార్ధన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## బాటసారులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ



**కాకినాడ,జూన్ 9 (వార్తాప్రభ) :** ఏపీ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డివి. వరలక్ష్మి, భాస్కరమ్మ,కస్తూరి టి.సీతారామ మూర్తి,ఫణి కుమారి ల సౌజన్యంతో సుమారు 500 మంది బాటసారులకు పెన్షనర్ కార్యాలయ సభ్యులచే మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమములో కె. పద్మనాభం,ఇబ్రహీం సిహెచ్.నరసింహారావు, అజీజుల్లా,టి. సీతారామ మూర్తి,పివి. సుబ్బారావు,కె. అర్జున్ రావు, టి.ఆదినారాయణ,బి. రాంబాబు,సుబ్బారావు బి. కృష్ణ, సాజిదా, మిస్ శేషగిరి ,సిహెచ్ సరోజినీ,వి. సరస్వతి,వి.లక్ష్మి వి. విజయ లక్ష్మి పాల్గొని ఎండ తీవ్రతలో బాటసారులకు మజ్జిగ ప్యాకెట్స్ పంచడం జరిగినది.

## కార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్ వెనిగండ్ల రాము



**పెడన,జూన్ 9 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం మండలం కవుతరం గ్రామంలో మండల ఐటీడీపీ అధ్యక్షులు బొల్లా తాతారావు పార్థివ దేహానికి పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాజీ ఎమ్మెల్యే చైర్మన్ రావి వెంకటేశ్వరావు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతేగాకుండా అంతిమయాత్రలో పాల్గొని పాడె కూడా మోసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర స్థాయి క్లాసులు ప్రారంభం



**పెనుగంచిప్రోలు,జూన్ 9 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సీపీఐ ) రాష్ట్ర స్థాయి క్లాసులు పెనుగంచిప్రోలు లోని మునేటి ఒడ్డున వున్న స్నేహ గార్డెన్ లో 10 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరగనున్నాయి. అందుకే మున్నేటి కాజ్ వే పై ఎర్ర ఎర్ర నీ జండాలతో వచ్చే ప్రతి నిదులకు స్వాగతం పలుకు తున్న పెనుగంచిప్రోలు మండల కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు.

# బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ పేదలపై భారాలు మోపుతుంది - పి.వి.ఆంజనేయులు

● పెరిగిన ఇంధనాల ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో....



**మైలవరం,జూన్ 9 (వార్తాప్రభ) :** బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సబ్సిడీలు,రాయితీలు ఇస్తూ పేదలపై అధిక భారాలు మోపుతుందని సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల వీరాంజనేయులు అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల భారాలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల నేతలు మైలవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో 30వ జాతీయ రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం నేతలు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఒకవక్క నిత్యవసర ధరలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని, మరోవైపు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతంగా పెంచేసి ప్రజల నడ్డివిరిసిందన్నారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు సబ్సిడీలు, రాయితీలు ఇస్తూ పేదల పై భారాలు మోపడాన్ని ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు.తక్షణమే పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లు ధనవంతులు విలాసవంతంగా తిరిగే విమానాల ఫ్యూయల్ ఆయిల్ రేట్లు తగ్గించి పేదలపై భారం వేయడం దుర్మార్గమన్నారు.రాష్ట్రంలో కృష్ణ, గోదావరి అలాగే దేశంలో ఉత్పత్తి అవుతున్న చమురును గుజరాత్ , మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలకు సరఫరా చేసి ఇక్కడ నుంచి దేశమంతటా చమురు అమ్ముకొని రిలయన్స్ లాంటి కంపెనీలు భారీగా లాభం పడుతుంటే ఆయిల్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేజీ బేసిన్ లో ఉత్పత్తి అవుతున్న గ్యాస్ ఆయిల్ చట్టబద్ధంగా రావలసిన 50 శాతం రాష్ట్ర వాటాని రాష్ట్ర ప్రజలకు అందించాలని సిపిఎం పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఆయిల్ కంపెనీలు కృత్రిమ కొరతను సృష్టించడం కారణంగా బైక్స్, స్కూటర్స్, ఆటో , మినీ వాహనాలు , లారీ యజమానులను ఇబ్బందులకు గురిచేసిందన్నా రు.రైతులకు పొలాలు దున్నుకునేందుకు కూడా ఆంక్షలుతో డీజిల్ ఇవ్వడం దుర్మార్గమన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తో చర్చలు జరిపి ఆయిల్ సరఫరాను పునరుద్ధరించటంలో టిడిపి కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వినియోగదారులకు అందుబాటులోకి పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలను తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, ఎస్ ఇసాక్, రావుల సుబ్బారావు, ఎస్ పౌలు, సుబ్బారెడ్డి, లంక వెంకటేశ్వరావు, ముఠావర్కర్ సీనియర్ నాయకులు తిరుపతిరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం శ్రీనివాస్ రావు, కోట సురేష్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు కొండిశెట్టి సురేష్, విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పసుసంపద పెంపుతో గ్రామ సంపద





**హనుమాన్ జంక్షన్,జూన్ 9 (వార్తాప్రభ) :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో పశుసంపద ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, ఆ లక్ష్యాలను నెరవేర్చడానికి మరియు పాడి రైతులకు సుస్థిర ఆదాయం అందించే విధంగా పాడి పరిశ్రమను ప్రోత్సహించాలని పశుసంవర్ధక శాఖ కార్యక్రమాలను రూపొందిస్తోందని, దానిలో భాగంగా పసుసంపద పెంపుతో గ్రామ సంపద పెంపు అనే కార్యక్రమంలో పశువు యొక్క ప్రత్యుత్పత్తి ఉత్పాదక జీవితచక్రాన్ని నిశితంగా పర్యవేక్షించే కార్యక్రమాలను శాఖ ప్రారంభించిందని ఏపీ ఎల్ డి ఏ గన్నవరం కార్యనిర్వహణాధికారి డాక్టర్ యాస్ నాగభూషణరావు తెలియజేశారు. స్థానిక రేమల్లె పశు వైద్యశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గన్నవరం ఉపసంచాలకులు డాక్టర్ ఎల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పశువుల యొక్క సంతానోత్పత్తి, క్రమం తప్పకుండా ఈనడం అధిక పాల దిగుబడుల ద్వారా పశు ఉత్పాదకత మెరుగుపడుతుందని తెలియజేశారు. కృత్రిమ గర్భధారణ గర్భ నిర్ధారణ వంధ్యత్వ నిర్వహణ పోషకాహార సంరక్షణ దూడల పెంపకం వంటి శాస్త్రీయ చర్యలు పశు ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు. ఈ లక్ష్యాలను చేరడానికి పశుసంవర్ధక శాఖ ద్వారా రూపొందించబడిన గ్రామాలలో పునరుత్పత్తి వయసులో ఉన్న పశువుల సర్వేను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం కార్యాలయం సహాయ సంచాలకులు డాక్టర్ పి .చంద్రమోహన్, బాపులపాడు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ యం ప్రమీలారాణి రేమల్లె పశు వైద్యాధికారిణి డాక్టర్ యం సుధారాణి పారా వెటర్నరీ సిబ్బంది మరియు ఏహెచ్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల అభివృద్ధికి 'నవచేతన' - సీడీపివో కె.పుష్పలత

–ఏఐ సాధనాల వినియోగంపై అంగన్వాడీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ






**జి.కొండూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** చిన్నారి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'నవచేతన' పేరుతో బాల్యారంభ అభివృద్ధి (ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్) ఈసీడీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సీడీపివో కె.పుష్పలత పేర్కొన్నారు.ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు పరిధిలోని జి.కొండూరు మండలంలోని జి.కొండూరు, వెలగలేరు సెక్టార్లలోని అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు జి.కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐ ఎనేబుల్డ్ ఈసీడి స్క్రీనింగ్ 0–6 సంవత్సరా ల పిల్లల గురించి రెండు సెక్టార్ల సూపర్వైజర్లు డి.జోజి కటాక్షం, ఐ.అన్నమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.నవచేతన పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమానికి సీడీపివో పుష్పలత హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ డిజిటల్ సాధనాల వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.గర్భధారణ నుంచి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి వెయ్యి రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని,ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది.పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం మూడేళ్లలోపు, 90 శాతం ఆరేళ్లలోపు పూర్తవుతుంది. ప్రారంభ సంవత్సరాల్లో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు,భద్రత,పిల్లల భవిష్యత్తు, విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత, శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం చూపుతాయన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి. జోజి కటాక్షం, ఐ. అన్నమ్మ లు నవచేతన యాప్ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల శారీరక మరియు మానసిక ఎదుగుద లను ఈ యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగు తుందని తెలియజేశారు.చిన్నారుల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యం చేసుకునేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖలు సమన్వయంతో 'నవచేతన' అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు.డా.పి. చైతన్య మైల్ స్టోన్స్, పిల్లల ఎదుగుదల, ఆటిజా గురించి క్షుణ్ణంగా వివరించారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ ఆర్.డి.ఓ కు వినతి



**తిరువూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** తిరువూరు నగర పంచాయతీబిరాజుపేట 1 వ వార్డు లో స్మశాన వాటికకు ఒక ఎకరం స్థలం కేటాయించాలనిబి అలాగే వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కొత్త కాలనీ లో మురుగు నీరు చేరకుండా పరిశుభ్రత మరియు జంగిల్ క్లియరెన్స్ పనులుబి చేపట్టి కచ్చా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని లేఖ లో కోరుతూ రెవిన్యూబి డివిజనల్ కార్యాలయంలో ఆర్.డి. ఓబి ఏ.కుమార్ కు వినతి పత్రం అందించిన టీడీపీ నాయకులుబివినతి పత్రం అందజ ేసిన వారిలో టీడీపీ నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు వెంకటేశ్వరరావు మరియు వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు






**నెల్లూరు పట్టణం లోని వీపీర్ కన్వెన్షన్ సెంటర్ నందు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ నుండి గౌరవ డాక్టరేట్ స్వీకరించిన రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు యాదవ్ ని ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లూరు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్**

**–నెల్లూరు,జూన్ 9 (వార్తాప్రభ) :**

## బోట్లవానిపాలెం అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట




**పెడన,జూన్ 9 (వార్తాప్రభ) :** బందరు ఐసిడిఎస్ ప్రాజెక్టు తాళ్లపాలెం సెక్టార్ పరిధిలోని బోట్లవానిపాలెం అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నాడు బడిబాట కార్యక్రమం చేపట్టారు. పిల్లలు అంగన్వాడి కేంద్రంలో చేరే విధంగా అలాగే ఐదు సంవత్సరాలు నిండిన అంగన్వాడి పిల్లలను మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు పంపే విధంగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. పిల్లలు తల్లులతో గ్రామంలో ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ పేపేటి ఉమా సుశీల తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్..

● సిపిఎం సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో..



**తిరువూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర రోకో జాతీయ రహదారిపై తిరువూరులోని ఇబ్రహీంపట్నం– జగదల్పూర్ (NHAI 30) సిపిఎం సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్.. చేస్తూ రాస్తారోకో నిర్వహించిన వామపక్ష పార్టీలు జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయిన వాహనాలు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వలన సామాన్యులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం కొనసాగించాలంటే ఆర్థిక భారంగా మారింది తక్షణమే పెంచిన పెట్రోల్ డీజిల్ ధర తగ్గించాలి సామాన్యుడికి ఆర్థిక భారం తగ్గించాలని డిమాండ్ చేశారు మేము చేసే ఈ పోరాటం మాకోసం కాదు మన అందరి కోసం మీరందరూ ఎంత బాధ్యతగా మాకు మద్దతుగా సహకరించినందుకు సిపిఎం సిపిఐ పార్టీ తరఫునుండి ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన వామపక్ష పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పి 4 పథకం కింద లబ్ధిదారునికి పవర్ స్ప్రేయర్ అందజేత



**గుడివాడ,జూన్ 9 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం, వడ్లమన్నాడు గ్రామానికి చెందిన లబ్ధిదారుడు మండా సురేష్కు పి4 కార్యక్రమం కింద మెయిల్ సంస్థ, ఏ.పి.మాస్ సహకారంతో పవర్ స్ప్రేయర్ను అందజేశారు. ఈ పరికరం వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో పాటు, జీవనోపాధి మెరుగుపడేందుకు దోహదపడుతుందని లబ్ధిదారుడు ఆనందం వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన ఉపాధి పరికరాలను అందించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్బాబు, వడ్లమన్నాడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గరికిపాటి రాంబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి సత్తిబాబు, పామర్తి సూరిబాబు, సురేంద్ర, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు అందరూ సురక్షిత మాతృత్వ అభియాన్ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి డా.మిధున



**కృత్తివెన్ను,జూన్ 9 (వార్తాప్రభ) :** ప్రతి నెల తొమ్మిదవ తారీకు జరిగే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కృతివెన్ను లో ఈ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించినట్లు వైద్యాధికారులు డా.సాయి సందీప్ డా.మిధున తెలిపారు. ప్రభుత్వం ఈ కార్యక్రమం మొదలు పెట్టి పది సంవత్సరాలు అయినందున పై అధికారుల ఆదేశాల మేరకు గర్భవతులందరికీ కూడా హైట్, వైట్ బీపీ షుగర్ బ్లడ్ పర్సంటేజ్ వైరల్ మార్కెర్స్ టెస్ట్ యూరిన్ టెస్టులు బ్లడ్ గ్రూప్ పరీక్షలు ఓరల్ గ్లూకోజ్ టోలరెన్స్ టెస్ట్ నిర్వహించి డా.మిధున చే గర్భవతులందరికీ కూడా చెకప్ జరిగిందని హై రిస్క్ గర్భం ఉన్నవాళ్ళని ఐడెంటిపై చేశామని,వారికి సలహాలు సూచనలు ఇవ్వటం జరిగిందని అలాగే వారు ప్రెగ్నెన్సీ టైమ్ లోతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తినవలసిన పోషకాహారం గురించి తినకూడని ఆహారం గురించి వివరించారని మాతృత్వ సంరక్షణ కార్యక్రమం లో భాగంగా గర్భవతులకు నార్మల్ డెలివరీ అయ్యేదానికి కొన్ని ఎక్సర్సైజులు లు నేర్పించటం జరిగిందని వైద్యాధికారి డా.మిధున తెలిపారు. పోషక ఆహారం లో భాగం గా 27 మంది గర్భవతులందరికీ కూడా రాగి జావా మరియు పోషక ఆహార భోజనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్స్ మేరీ మరియు సిబ్బంది పాల్గొన్నారు




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 65 | ది. 10-6-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 65 | Date : 10-6-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |

# ఏపీ ఈజ్ బ్యాక్-దేశవ్యాప్త చర్చగా మారిన నాయుడు గిరీ

- రాష్ట్రానికి వరదలా పెట్టుబడులు... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎంఓయూల ఛేజింగ్
- రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిన 800 కంపెనీలు
- ప్రాసెస్ లోకి వచ్చిన 68 శాతం ఎంఓయూలు
- పెట్టుబడుల సాకారానికి నిత్యం కేంద్రంతో సంప్రదింపులు
- ఎంఓయూల అమలుకు ప్రత్యేక నోడల్ అధికారులు... జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మారుతోన్న ఏపీ ముఖ చిత్రం
- ఎంఓయూల అమలును నిరంతరం పర్యవేక్షిస్తోన్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్



ఫైల్ ఫోటోస్

**అమరావతి,జూన్ 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రం శరవేగంగా మారుతోంది. రెండేళ్లల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానంలో తన స్టైల్ మార్చారు. గతానికి భిన్నంగా వెళ్లడం మొదలు పెట్టారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అవలంభించింది. ఆ స్పీడుతోనే నాడు కొన్ని కీలక పెట్టుబడులు తెచ్చింది. కియా కార్ల కంపెనీని తెచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లా.. ప్రత్యేకించి పెనుకొండ ప్రాంతం రూపు రేఖలు మార్చింది. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. దీంట్లో భాగంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి.. భారీ స్థాయిలో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. గత రెండేళ్ల కాలంలో సుమారు 800 కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరిచాయి. ప్రస్తుతం రెండేళ్ల కాలంలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ఆసక్తి కనబరిస్తే.. వీటి ద్వారా సుమారు 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. వీటిల్లో రూ. 21.64 లక్షల కోట్ల పెట్టుబడులు వివిధ ఎంఓయూల ద్వారానే వస్తున్నాయి. 2025 ఏడాదిలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న ఒప్పందాలతో పాటు... వివిధ వేదికల మీద.. వివిధ సందర్భాల్లో కుదుర్చుకున్న ఒప్పందాలన్నీ కలిపి మొత్తంగా రూ. 21.64 లక్షల కోట్లుగా ఉంటే.. వీటి ద్వారా 21.20 లక్షల ఉద్యోగాలు రానున్నాయి.

**రికార్డు స్థాయిలో పెట్టుబడులు... పర్ఫెక్ట్ మానిటరింగ్..** "ఆంధ్రప్రదేశ్ ఈజ్ బ్యాక్" అనే నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం వైపు చూడటానికే భయపడి, పెట్టుబడులు వెనక్కి తీసుకుని పారిపోయిన కంపెనీలు... నేడు ఏపీ వైపు క్యూ కడుతున్నాయి. ఎంఓయూలు కుదుర్చుకోవడం.. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టేయడమనేది గతంలో జరిగిన వ్యవహారం. ఆ విధానానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంఓయూల విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. కుదుర్చుకున్న ఎంఓయూలను నిరంతరం మానిటర్ చేసేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా... కుదిరిన ప్రతి ఒప్పందాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, కంపెనీలు క్షేత్రస్థాయిలోకి వచ్చేలా ప్రభుత్వం చేస్తున్న 'ఛేజింగ్' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటే ఏమిటో ఏపీ దేశానికి కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. ఫలితంగానే దేశానికి వచ్చిన FDIల్లో 25.3 శాతం FDIలు రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చాయి. పెట్టుబడుల పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం అధికారులకు ప్రత్యేకంగా అప్పగించింది. కేవలం అధికారులుగా కుర్చీలకే పరిమితం కాకుండా... ప్రభుత్వం తరపున మార్కెటింగ్ మేనేజర్లుగా మారి పారిశ్రామికవేత్తల వెంట పడాలి.. వారి సమస్యలను పరిష్కరించి పరిశ్రమలు స్థాపించేలా చూడాలని సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులకు నిర్దేశిస్తూ ఉంటారు. ఎంఓయూల అమలుకు మూడు రీజియన్లకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడంతో పాటు, జిల్లా కలెక్టర్లకు నిర్దిష్టమైన బాధ్యతలు అప్పగించారు. ఎంఓయూల విషయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా నిరంతరం ఛేజింగ్ చేస్తుండడం వల్లే వల్లే అతి తక్కువ కాలంలోనే కంపెనీలు సాకారమవుతున్నాయి.

**36 రోజుల్లోనే 'ఆమ్కా'.. గూగుల్ కోసం నిబంధనల మార్పు..** పెట్టుబడులు, పరిశ్రమలను గ్రౌండ్ చేసే విషయంలో ప్రభుత్వ వేగానికి, పట్టుదలకు ఆమీజారా ప్రాజెక్టే నిలువెత్తు నిదర్శనం. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో అడుగుపెట్టి పనులు ప్రారంభించింది. ఆమ్కా విషయంలోనే కాదు.. ఇదే వేగంతో... కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ, ప్రత్యేక ఫోకస్ పెట్టడం ద్వారా దిగ్గజ సంస్థలన్నీ ఏపీ వైపు చూస్తున్నాయి. ప్రతిష్టాత్మక గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం కోసం ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చర్చించి.. అవసరమైన మేరకు నిబంధనల్లోనే కీలక మార్పులు చేసేందుకు అంగీకరించేలా కేంద్రాన్ని ఒప్పించారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా చారిత్రాత్మక అడుగు

- మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు 553 టీజీఎస్ఆర్టీసీ బస్సుల అందచేత.
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,జూన్ 9 (వార్తాప్రభ) :** మహిళలు సంక్షేమ పథకాల లబ్ధిదారులుగానే కాకుండా ఆస్తుల యజమానులు, వ్యాపారవేత్తలు, సంపద సృష్టికర్తలు, ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండల మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసిన 553 టీజీఎస్ఆర్టీసీ బస్సులను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో హాజరైన మహిళా సంఘాల సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి, మహిళలు సమాజంలో సగం, ఆకాశంలో సగం అని పేర్కొంటూ అభివృద్ధి ఫలితాలలో కూడా వారికి సమాన భాగస్వామ్యం ఉండాలని అన్నారు. మహిళలను రుణగ్రహీతల స్థాయి నుంచి ఆస్తుల యజమానుల స్థాయికి తీసుకువెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 553 మండల మహిళా సమాఖ్యలు రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 బస్సులను కొనుగోలు చేసి టీజీఎస్ఆర్టీసీకి లీజుకు ఇచ్చాయని వెల్లడించారు. ప్రతి బస్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా మహిళా సమాఖ్యలకు నెలకు సుమారు రూ.3.84 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్లకు పైగా అద్దె ఆదాయం మహిళా సమాఖ్యలకు అందినట్లు చెప్పారు. ఈ బస్సులు కేవలం రవాణా వాహనాలు కావని, తెలంగాణ మహిళల ఆర్థిక స్వావలంబనకు, ఆత్మవిశ్వాసానికి, యాజమాన్య హక్కులకు ప్రతీకలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సంక్షేమం నుంచి సంపద సృష్టి వైపు మహిళలను తీసుకువెళ్లే ఆర్థిక విప్లవానికి ఇవి చిహ్నాలుగా నిలుస్తాయని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలులో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఇప్పటివరకు 308 కోట్లకు పైగా మహిళా ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళలు సుమారు రూ.10,696 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నారని వెల్లడించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలను రవాణా, వ్యవసాయం, మార్కెటింగ్, ఆహార ప్రాసెసింగ్, సేవారంగం, వాణిజ్యం, పునరుత్పాదక ఇంధన రంగాలలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లాకు చెందిన ఒక మహిళ స్వయం సహాయక సంఘం ద్వారా ఎదిగి పెట్రోల్ బంక్ యజమానిగా నిలిచిన ఉదాహరణను ప్రస్తావించిన ముఖ్యమంత్రి, రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి వేలాది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో కార్పొరేట్ కార్యాలయాలకు సమానమైన సౌకర్యాలతో మహిళా శక్తి భవనాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక మార్కెటింగ్ మరియు వాణిజ్య మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలబడతాం

- పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోం
- మృతుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తాం
- స్టీల్ ప్లాంట్ ప్రాసెస్ లో ఎక్కడా లోపం లేదు
- స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలు
- విశాఖ ఉక్కుకు స్లర్రీ పైప్ లైన్ తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వానిది
- విశాఖ విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం,జూన్ 9 (వార్తాప్రభ) :** స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు శాశ్వతంగా అండగా నిలబడతామని, పరిహారం ప్రకటించి చేతులు దులుపుకోం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రూ.15వేల కోట్ల ప్యాకేజీతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తిరిగి ఉత్పత్తి కూడా ప్రారంభించాం. ఇలాంటి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ లో సోమవారం జరిగిన ప్రమాదం చాలా బాధాకరం. బెస్ట్ టెక్నాలజీ ఉన్న ప్లాంట్ ఇది. ప్రమాదం జరిగిన వెంటనే కలెక్టర్, సీపీ, హోంమంత్రి, స్థానిక ఎంపీ, పల్లా గారు వచ్చారు. సోమవారం రాత్రి కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి గారు స్వయంగా వచ్చి పరిస్థితులను సమీక్షించారు. కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కూడా వచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధికి ఇది నిదర్శనం.

**ఈ రాత్రికే ముందుగా మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం..** నేను కేవలం చెక్ ఇవ్వడానికి రాలేదు. బాధిత కుటుంబాలకు శాశ్వతంగా అండగా నిలబడేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగు వేసింది. పర్మినెంట్ అయినా, కాంట్రాక్ట్ అయినా మృతుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి గారు పెద్దమనసుతో హామీ ఇచ్చారు. గతంలో ఈవిధంగా ఎక్కడా జరగలేదు. అవసరమైతే దీనిని కేబినెట్ కు కూడా తీసుకెళ్తానని ఆయన చెప్పారు. తనదీ బాధ్యత అని చెప్పారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత మాపై ఉంది. స్టీల్ ప్లాంట్ రూల్స్ ప్రకారం కొంతమందికి ఎక్కువ ఎక్స్ గ్రేషియా అందుతుంది. ఎంతుంటే అంత ఇవ్వాలి. ఇప్పటికే సీఎండీ చాలా స్పష్టంగా చెప్పారు. కుమార స్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు మొదటి విడత కింద మృతి చెందిన 8 కుటుంబాలకు ఈ రోజు రూ.25 లక్షలు పరిహారం అందజేస్తాం. దానితర్వాత రావాల్సిన ఎక్స్ గ్రేషియా, పీఎఫ్ నగదు, స్టీల్ ప్లాంట్ నుంచి రావాల్సింది కూడా మొత్తం కాలిక్యులేట్ చేసి ఆయా కుటుంబాల అకౌంట్ లో వేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అంత్యక్రియల అనంతరం అందరం మరోసారి చర్చించి ఏం చేయాలో ఆలోచన చేస్తాం. బాధిత కుటుంబాల పిల్లలు సొంత కాళ్లపై నిలబడేలా చేయాల్సిన బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వంపై ఉంది.

**స్టీల్ ప్లాంట్ ప్రమాదంపై కమిటీ నివేదిక తర్వాత చర్యలు..** గతంలో విశాఖ ఉక్కును ఎన్డీఏ ప్రభుత్వం ఏవిధంగా కలిసికట్టుగా కాపాడిందో అదేవిధంగా కార్మికుల కుటుంబాలకు మేం అండగా నిలబడతాం. ప్రమాదంపై ఇప్పటికే కమిటీని నియమించారు. ఉక్కుద్రవం పొంగడం కాకుండా పైనుంచి కక్కడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. దీనిపై క్షుణ్ణంగా పరిశీలన జరుగుతుంది. కమిటీ నివేదిక తర్వాత ఏం చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ రోజు క్షతగాత్రుల్లో ఒకరైన శ్రీనివాసరావును కలిశాను. విశాఖ ఉక్కును కాపాడాలని చెప్పారు.

**స్టీల్ ప్లాంట్ లో ప్రాసెస్ లో ఎక్కడా లోపం లేదు..** స్టీల్ ప్లాంట్ లో తక్కువ మంది కార్మికులు ఉండటం వల్ల ఈ ప్రమాదం జరగలేదు. ప్రాసెసింగ్ లో ఎలాంటి పొరపాటు, తేడాలు లేవు. లాడిల్ భారీ శబ్దంతో ఒక్కసారి పేలిపోయింది, కక్కింది. ఇది ఎందుకు జరిగిందో తెలియదు. స్టీల్ ప్లాంట్ లో వినియోగించే రష్యన్ టెక్నాలజీ బెస్ట్ టెక్నాలజీనే. కమిటీ నివేదిక తర్వాత చర్యలు తీసుకుంటాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తాం.

**విశాఖ ఉక్కుకు స్లర్రీ పైప్ లైన్ తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వానిది..** విశాఖ ఉక్కుకు కూడా స్లర్రీ పైప్ లైన్ వేయాలి. దీనిపై ఏనాడు ఏ కార్మిక సంఘం నాయకులు మాట్లాడలేదు. విశాఖ ఉక్కుకు స్లర్రీ పైప్ లైన్ కూడా తీసుకువచ్చే బాధ్యత ప్రభుత్వానిది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. కార్మికులను చూసుకునే బాధ్యత నాది. పరిహారం అందించి చేతులు దులుపుకుని పోవాలని కార్మిక నేతలు మాట్లాడుతున్నారు. ఇది సరికాదు. ఎక్స్ గ్రేషియా ఇస్తాం. ఇందులో ఎలాంటి అనుమానం లేదు. అసలు మీరు ప్యాకేజీ ఇవ్వకుంటే ప్లాంట్ తెరుచుకునేదికాదని, ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని మాట్లాడుతున్నారు. ప్రజలు కూడా ఆలోచించాలి. వారు అడిగిన ఎక్స్ గ్రేషియా కంటే రెగ్యులర్ ఉద్యోగులకు ఇంకా ఎక్కువ వస్తుంది.

**మృతుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తాం..** పర్మినెంట్ అయినా, కాంట్రాక్ట్ అయినా మృతుల కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తాం. ఇదీ ఎన్డీయే చిత్తశుద్ధి. ఎల్జీ పాలిమర్స్ బాధితులకు మేం వచ్చిన తర్వాత న్యాయం చేశాం.

**బాధిత కుటుంబాలకు పరామర్శ ..** అంతకుముందు విశాఖ కేజీహెచ్ కు వచ్చిన మంత్రి నారా లోకేష్ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం సెవెన్ హిల్స్, కిమ్స్ ఆసుపత్రిలో స్టీల్ ప్లాంట్ ప్రమాద క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. అనంతరం స్టీల్ ప్లాంట్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. కార్మికులతో మాట్లాడి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ప్రాజెక్టులతో ఆర్థిక కార్యకలాపాలు రెట్టింపు

- ఆర్థిక వృద్ధి విశ్లేషణకు నెలవారీ నివేదికలు
- జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకునేలా సామర్థ్యాల పెంపు
- ఏఐతో పన్నులు, రెవెన్యూ వసూళ్లపై దృష్టి
- జీఎస్డీపీ లక్ష్యాలు, కేపీఐపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, జూన్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర స్థూల ఉత్పత్తి, రాష్ట్రంలోని ఆర్థిక వృద్ధిని విశ్లేషించేందుకు నెల వారీ నివేదికల్ని రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర- క్షేత్రస్థాయి ఆర్థిక స్థితిగతులను విశ్లేషించేందుకు ప్రతి నెలా నిర్దేశిత తేదీన ఆర్థిక నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. నెల, త్రైమాసికం, అర్ధ సంవత్సరంలో నమోదయ్యే వివిధ గణాంకాల ద్వారా ఎప్పటికప్పుడు జీఎస్డీపీ లక్ష్యాన్ని సమీక్షించు కునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి లక్ష్యాలు, కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి కీ పెర్ఫార్మెన్సు ఇండికేటర్లను సాధించే అంశంపై సీఎం దిశానిర్దేశం చేశారు. జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న సూచికలను మెరుగు పరచడం, అగ్రశ్రేణి రాష్ట్రాలతో సమానంగా లక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలతో పాటు రియల్ గ్రోత్ ఆధారంగా పనితీరును అంచనా వేసేలా స్కోరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలపై చేసే వ్యయంపై 3.5 రెట్ల మేర ఆర్థిక కార్యకలాపాలు జరిగేందుకు ఆస్కారం ఉంటుందని రియల్ టైమ్ లో ఈ ఆర్థిక వ్యవహారాల పర్యవేక్షణకు ఓ ఏఐ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలని సీఎం నిర్దేశించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా డేటా డ్రివెన్ గవర్నెన్సుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ రంగంలోనూ గ్రాస్ వాల్యూ అడిషన్ ను పెంచేందుకు శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. తయారీ, గనులు, వాణిజ్యం,రవాణా తదితర రంగాలతో పాటు అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టులతో ఆర్థిక వ్యవస్థకు మల్టిప్లైయర్ ఎఫెక్ట్ వచ్చేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. అధికారులు, ఉద్యోగుల సామర్థ్యాల పెంపుపై జూలై 2-3 తేదీల్లో రాష్ట్రస్థాయి వర్క్ షాప్ నిర్వహించాలని సీఎం సూచించారు. జీఎస్టీ సహా పన్ను వసూళ్లపై పూర్తి సాంకేతికతను వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ, ఉద్యాన, రవాణా, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వర్జీనియా పొగాకు రైతులు, కంపెనీల సమన్వయంతోనే మార్కెట్‌కు స్థిరత్వం

- కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ.. కేంద్ర ప్రభుత్వంతో విస్తృత చర్చలు
- ఎగుమతిదారులకు వడ్డీ రాయితీ పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్రం
- రోజువారీ కొనుగోళ్లు 150 బేళ్ల నుంచి 700 బేళ్లకు పెరుగుదల... త్వరలో 1200 బేళ్ల లక్ష్యం
- రైతులు అన్ని గ్రేడ్ల పొగాకును ఒకేసారి మార్కెట్‌కు తీసుకురావాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,జూన్ 9 (వార్తాప్రభ) :** వర్జీనియా పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి సమన్వయంతో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా, కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం, పొగాకు బోర్డు ఉన్నతాధికారులతో నిరంతర సంప్రదింపుల వలన పొగాకు బోర్డు ఈడీ, చైర్మన్ లకు కేంద్ర ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయటంతో పొగాకు మార్కెట్ పరిస్థితులు, కొనుగోళ్ల పురోగతి, ఎగుమతుల స్థితిగతులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం పొగాకు బోర్డు చైర్మన్ ఆధ్వర్యంలో రైతులు, కొనుగోలు సంస్థలతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. రైతులు, కంపెనీల అభిప్రాయాలను సమగ్రంగా పరిశీలించి కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతం చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు వివరించారు. అదే క్రమంలో పొగాకు బోర్డు చైర్మన్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ్ తో పాటు సంబంధిత ఉన్నతాధికారులను కలుసుకుని వర్జీనియా పొగాకు రైతుల పరిస్థితిని వివరించినట్లు చెప్పారు. రైతుల సమస్యలపై సానుకూల దృక్పథంతో స్పందించాలని కోరినట్లు వెల్లడించారు.

# సంపాదకీయం

## బాబు మార్కుకి నూరు మార్కులు !

ఏపీలో తెలుగుదేశం కూటమి 2024 జూన్ 12న కొలువు తీరింది. ఈ కూటమిలో 24 మంది మంత్రులు చేరారు. అందులో గతంలో మంత్రులుగా చేసిన వారు ఉన్నారు. అయితే ఎక్కువ మంది కొత్త వారు. ఇక అందరి కంటే అత్యంత సీనియర్ గా బాబుని చూడాలి. ఆయన నాలుగవ సారి సీఎం గా బాధ్యతలు అందుకున్నారు. ఆయనకు ఈ పదవి కొత్త కాదు, పైగా ఎంతో అనుభవం గడించారు బాబు జీవితంలో 45 ఏళ్ళకే సీఎం గా ఉన్నారు. ఆ తరువాత 65 ఏజ్ లోనూ 75వ ఏజ్ లోనూ అదే పదవిలో కొనసాగడం ఆయన సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో ఒక సంచలన రికార్డు గానే చూడాలి.ఇదిలా ఉంటే చంద్రబాబు నాలుగవ సారి సీఎం అయ్యాక ఆయనలో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. గతంలో ఆయన అధికారులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు అని విమర్శలు ఉండేవి. పాలన అంతా సీఈఓ తరహాలో నడిపించే వారు అని కూడా మాట్లాడేవారు. కానీ ఈసారి మాత్రం బాబు పూర్తిగా జనంతోనే ఉంటున్నారు. జనంతో మమేకం అవుతున్నారు. పేదలతో ఆయన అనుసంధానం అవుతున్న తీరు అద్భుతంగా ఉంది. దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా బాబు చేస్తున్నారు అన్న పేరు సంపాదించారు. ఆయన ఈ రెండేళ్లలో జిల్లాలకు తిరిగినన్ని సార్లు ఎవరూ ఎక్కడా తిరిగి ఉండరు. అంతే కాదు ఆయన పేదలతో కలసి మెలసి ఉంటూ వారికి ఒక కుటుంబ పెద్దగా భరోసా ఇస్తున్న తీరు కూడా చాలా మంది పాలకులకు స్ఫూర్తి దాయకం అని చెప్పాల్సి ఉంటుంది.ఇక బాబు 2024 జూలై 1న తొలిసారి సామాజిక పెన్షన్ ఇవ్వడానికి ఒక జిల్లాను ఎంచుకున్నారు. అది లగాయితూ ఆయన గడచిన 24 నెలలుగా ఠంచనుగా ప్రతీ నెలా ఒకటవ తేదీకి ఏదో ఒక జిల్లాకు వెళ్తున్నారు పేదవాడికి పెన్షన్ ఇవ్వడమే కాకుండా వారి బాగోగులను స్వయంగా తెలుసుకుంటున్నారు. అంతే కాదు అక్కడికక్కడ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు ఆటో డ్రైవర్ నుంచి చర్మ కార్మికుడు నుంచి కల్లు గీత కార్మికుడు మత్స్యకారుడు ఇలా వివిధ వృత్తుల వారిని బాబు కలుస్తూ ఆయా వృత్తులలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుంటూ ప్రభుత్వం తరపున చేయాల్సిన కార్యక్రమాలను చేస్తున్నారు. ఇది నిజంగా కూటమి ప్రభుత్వంలో బాబు సాధించిన ఘనతగా చెబుతున్నారు.ప్రజలతో మమేకం అవుతున్న తీరుకు సామాన్యులకు అందుబాటులో ఉంటున్న దానికి బాబుకు నూటికి నూరు మార్కులు ఇవ్వాల్సిందే అని అంటున్నారు. అంతే కాదు పేదల సీఎం గా తనను తాను ఎస్టాబ్లిష్ చేసుకోవడంలో బాబు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఒక విధంగా ఇది బాబులోని మరో కోణాన్ని బయట పెట్టింది అని అంటున్నారు. మా ముఖ్యమంత్రితో మేము అన్న నిబ్బరం పేదలలో కలిగించారని కూడా చెబుతున్నారు. తాజాగా చూస్తే తన అభిమానిని దగ్గరకు తీసుకుని హగ్ ఇచ్చి సమస్యలకు పరిష్కారం చూపించిన ఘటన సిద్ధాంతంలో చోటు చేసుకుంది. ఇవన్నీ చూసిన మీదట బాబు రెండేళ్ళలో ఏమి చేశారు ఏమి సాధించారు అన్న వారికి జవాబుల సంగతేమో కానీ సామాన్యుల సీఎం గా బాబు మాత్రం తనదైన కొత్త ఆవిష్కరణ చేసి చూపించారు అన్నది వాస్తవం అని అంటున్నారు.

## మెరుగైన వైద్యం కోసం రూ 11లక్షల 95 వేల ఎల్ ఓ సీలు అందజేత...



**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) లను మంగళవారం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు బాధితులకు అందజేశారు..37 వ డివిజన్ బ్రాహ్మణ వీధికి చెందిన దీర్ఘాసి సూర్యనారాయణ (62) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు .. అతనికి శస్త్ర చికిత్స చేయాలని మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 8 లక్షల 35 వేల ఎల్ ఓ సీ ను 37 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు పోలిశెట్టి శివ, 37 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు హరీష్ వ్యాస్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. 50 వ డివిజన్ కు చెందిన ఎ వెంకటరత్నం (60) ప్యాంక్రియాటైటిస్‌తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 60 వేల ఎల్ ఓ సీ ను తెలుగు యువత నాయకులు దాడి మురళి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. అదేవిధంగా 35 వ డివిజన్ పేజ్జోని పేటకు చెందిన షేక్ స్వాతి (35) అండాశయ సమస్యతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష విలువైన ఎల్ ఓ సీ ను ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు... త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ లను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## 11న మండల సర్వసభ్య సమావేశం

**చేజర్ల జూన్ 09 (వార్తాప్రభ)** చేజర్ల మండల ప్రజా పరిషత్ 21వ సాధారణ సర్వసభ్య సమావేశం జూన్ 11న ఉదయం 11 గంటలకు చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు చేజర్ల ఎంపీడీవో అమర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు జడ్పిటిసి గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు పంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## స్కూటీని ఢీకొన్న కారు... ఒకరికి గాయాలు

**ధర్మవరం జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మవరం పట్టణంలో మంగళవారం సాయంత్రం దేవీ నర్సింగ్ హోమ్ సమీపంలో స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అతన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**




**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా నేతాజీ బ్రిడ్జి, రాణిగారి తోట, కృష్ణలంక ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా కృష్ణలంకలోని రివర్ ఫ్రంట్ పార్కులో నిర్వహించిన మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను అక్కడున్న ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఇటీవల నగరంలో అధిక వర్షాలు మరియు ఈదురుగాలుల ప్రభావంతో పరిశుభ్రత నిర్వహణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడా లోపాలకు తావు లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.తదుపరి కృష్ణలంక రివర్ ఫ్రంట్ పార్కులో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని కామన్ యోగా ప్రోటోకాల్‌కు అనుగుణంగా యోగాసనాలు చేశారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమాలతో పాటు యోగా పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వార్డు స్థాయి నుంచి నగర, జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు ఈ కార్యక్రమాలు విస్తరించనున్న నేపథ్యంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రాణిగారి తోటలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహార నాణ్యత, పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇన్‌చార్జ్) రామారావు, అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గోపాల్ నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్, కిరోసిన్, నిత్యవసర ధరలను తగ్గించాలి-వామపక్షాలు డిమాండ్





**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బిజెపి నేతృత్వంలోని కేంద్ర ఎన్ డిఏ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్, కిరోసిన్, గ్యాస్ ధరలను తగ్గించాలని వామపక్ష పార్టీ నేతలు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల పిలుపు మేరకు మంగళవారం కృష్ణలంక రాణీగారితోట జాతీయ రహదారిపై వామపక్ష పార్టీలు రాస్తారోకో నిర్వహించాయి. బెంజిసర్కిల్, వారధి, బస్టాండ్ పలు వైపులా వాహనాలు బారుతీటంతో గంటపాటు వాహనాలు ఎక్కడివి అక్కడ స్థంభించిపోయాయి. మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన ప్రతిసారి చమురు ధరలు పెంచుతున్నారని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇటీవల అయిదు రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే పెట్రోల్ 109.50 నుంచి 117.50 రూపాయలకు పెంచారన్నారు. డిజిల్ 97 రూ. నుంచి 106 రూ. పెంచారని, గ్యాస్ ధర 960 రూ. 1000 రూ. వరకు గృహ వినియోగదారులు గ్యాస్ పలుకుతుందన్నారు. ఇక కమర్షియల్ గ్యాస్ ధర చెప్పనవసరం లేదన్నారు. కేంద్ర పెంచుతూ పోతుంటే రాష్ట్ర కూటమి ప్రభుత్వం, డబల్ ఇంజన్ సర్కార్ సోద్యం చూస్తుందని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలోని కృష్ణ, గోదావరి తీరప్రాంతాలైన పసర్లలంక, కాకినాడ దగ్గర, నరసర్సపురం, ముదినేపల్లి, నాగాయలంక తదితర ప్రాంతాల్లో చమురు, గ్యాస్ లభ్యమౌతుందన్నారు. ఏ ప్రాంతంలో లభ్యమైతే ఆ ప్రాఃతంలో 50% ఇచ్చి, ఇతర ప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వర్, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. హరినాథ్, న్యూడెక్రసీ నాయకులు పి. పద్మా, రవీంద్ర యంసిపిఐ(యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖాధర్ భాష, ఎస్ యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి అమరనాథ్, సిపిఐ( యంయల్) రాష్ట్ర నాయకులు యు. వీరబాబు, యంయల్ పిఐ(రెడ్ ఫ్లాగ్) రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్ బాబు తదితరులు ప్రసంగించారు. ఈ సంద్భంగా జరిగిన నిరసన సభకు సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి. కాశీనాథ్ అధ్యక్షులుగా వ్యవహారించారు. అధిక సంఖ్యలో వామపక్ష నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్తంభించిపోయిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులు క్రమబద్ధీకరించారు.

# పశ్చిమలో అవుట్ ఫాల్ డ్రైనేజీల సమస్యకు మోక్షం..

**ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో డ్రైన్లను పరిశీలించిన కన్సల్టింగ్ ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్లు**

**పశ్చిమలో ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారానికి నోచుకోని అపరిష్కృత డ్రైనేజీల సమస్యకు త్వరలో మోక్షం**





**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత డ్రైనేజీ పైపు లైన్ల సామర్థ్యం సరిపోకపోవడంతో జెండా చెట్టు అవుట్ ఫాల్ డ్రైనేజీ, పంజా సెంటర్, గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైనేజీ, రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీలు పొంగి మురుగు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 53 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు కూటమి కార్పోరేటర్లతో కలిసి పశ్చిమ లోని డ్రైనేజీ వ్యవస్థకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లారు..గత శనివారం ఎమ్మెల్యే సుజనా చౌదరి మాజీ కార్పొరేటర్లతో కలిసి పశ్చిమ లోని అవుట్ ఫాల్ డ్రైనేజీలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో నాగపూర్ కు చెందిన కన్సల్టింగ్ ఇంజనీరింగ్ మరియు టెక్నికల్ టీం సిబ్బంది మాజీ కార్పొరేటర్లతో కలిసి మంగళవారం పశ్చిమ లోని ప్రధాన ప్రాంతాలైన అవుట్ ఫాల్ డ్రైనేజీలను పరిశీలించారు..ఈ సందర్భంగా ఇంజనీరింగ్ టెక్నికల్ కన్సల్టెంట్స్ రఘునందన్, నితిన్ పురానిక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ప్రధాన ప్రాంతాలైన గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రైనేజీ, జండా చెట్టు, కృష్ణవేణి మార్కెట్, రైల్వే స్టేషన్, వెహికల్ డిపో తదితర ప్రాంతాలలోని అవుట్ ఫాల్ డ్రైనేజీలను పరిశీలించామన్నారు.ఎమ్మెల్యే సుజనా ఆదేశాలతో ప్రస్తుత మార్పులు ఆధునిక డ్రైనేజీ విధానాల సాధ్య సాధ్యలను పరిశీలిస్తున్నామన్నారు. తదుపరి కార్యాచరణ త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు..మాజీ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు మాట్లాడుతూ పశ్చిమ లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వర్షపు నీరు సమర్థవంతంగా బయటకు పంపడం, ప్రస్తుతం ఉన్న కాలువల సామర్థ్యాన్ని పెంచాలని కొత్తగా డ్రైనేజీలను రూపొందించాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ను కోరామన్నారు..ఎమ్మెల్యే ఆదేశాలతో టెక్నికల్ టీం సిబ్బందితో కలిసి డ్రైనేజీల వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు.ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో పశ్చిమలోని డ్రైనేజీల వ్యవస్థకు మోక్షం లభిస్తుందని కూటమి మాజీ కార్పొరేటర్లు ఆశాభావం వ్యక్తం చేశారు..మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మైలవరపు దుర్గారావు, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు, గుడివాడ నరేంద్ర రాఘవ, 53 వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు నందే విజయలక్ష్మి పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం రూ 11లక్షల 95 వేల ఎల్ ఓ సీలు అందజేత...




**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ ) లను మంగళవారం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలు బాధితులకు అందజేశారు..37 వ డివిజన్ బ్రాహ్మణ వీధికి చెందిన దీర్ఘాసి సూర్యనారాయణ (62) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు .. అతనికి శస్త్ర చికిత్స చేయాలని మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 8 లక్షల 35 వేల ఎల్ ఓ సీ ను 37 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు పోలిశెట్టి శివ, 37 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు హరీష్ వ్యాస్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. 50 వ డివిజన్ కు చెందిన ఎ వెంకటరత్నం (60) ప్యాంక్రియాటైటిస్‌తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 60 వేల ఎల్ ఓ సీ ను తెలుగు యువత నాయకులు దాడి మురళి బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. అదేవిధంగా 35 వ డివిజన్ పేజ్జోని పేటకు చెందిన షేక్ స్వాతి (35) అండాశయ సమస్యతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష విలువైన ఎల్ ఓ సీ ను ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు... త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ లను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

## ఆవు పెరుగుతో చేసిన మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జన సేవా సమితి ప్రజెంటర్ కాకుమాను బాగేశ్వరరావు, విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హెచ్195 సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రంగబాబు జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడ విద్యాధరపురం చెరువు సెంటర్ లో ఆవు పెరుగుతో చేసిన మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మశ్రీ పెంట సాయికిరణ్ పాల్గొని మాట్లాడుతూ భారతీయ జన సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పాతూరి నాగభూషణం గోశాల టీం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కుమ్మరిపాలెం మండల అధ్యక్షులు వెలుమూరి అయ్యప్ప, టిడిపి నాయకులు వెణుతురుమిల్లి శ్రీనివాసరావు, పోతకమురి కోటేశ్వరరావు, జనసేన నాయకులు జాగు సూరిబాబు, వైసిపి నాయకులు బోండా నిరీష్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ధనాలకోట రఘు, కొత్తుర్తి భ్రమరాచారి, కత్తురోజు సతీష్ కుమార్, పెదప్రోలు బాల సుబ్రహ్మణ్యం , నడిపల్లి నాగరాజు, కోనేటి జగదీష్, గొల్తి శివ, పట్నాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్..

- ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకం
- ప్రక్రియలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోల పాత్ర ముఖ్యం
- సర్ స్ఫూర్తికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది నిబద్ధతతో సేవలందించాలి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు దోష రహిత ఓటర్ల జాబితా కీలక మని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు, సిబ్బంది ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం నగరంలోని డా. బీఆర్ అంబేద్కర్ కళావేదికలో సర్ ప్రక్రియపై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సర్ ప్రక్రియలోని అయిదు దశలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) అందజేత, స్వీకరణ, ఫారాల డిజిటైజేషన్, పూర్తి షెడ్యూల్ తదితర వివరాలను వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఈ నెల 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని.. ఆపై జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని వివరించారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలని.. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా సర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పారదర్శకతకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాల సహకారంతో ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ?బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) తప్పనిసరిగా ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఈసీఐ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. సర్ చాలా కీలకమైన ప్రక్రియ అని, ఎన్నికల వ్యవస్థపై దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో భాగస్వామ్యులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఏడు నియోజకవర్గాల ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## అమ్మ అమృత వాక్కులు



అహర్నిశలు సాధన
అసలు విజయ రహస్యము
అభివృద్ధికి వంతెన
ఘన ఆత్మవిశ్వాసము
చేస్తేనే సాహసము
ఏదైనా సాధ్యము
లేకుంటే మాత్రము
తోడగును అపజయము
అమూల్యమైన పట్టుదల
దాస్యం నుంచి విడుదల
వచ్చు వరకు ఫలితము
వీడరాదు ధైర్యము
వేయాలి ముందడుగు
అనుకున్న దానిలో
అపరాదు మన పరుగు
ఆశయ సాధనలో

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# పేదల ఆరోగ్య భద్రతే కూటమి ప్రభుత్వ బాధ్యత

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**
**సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3.26 లక్షల ఎల్ఓసీలు అందజేత**



**ఇబ్రహీంపట్నం, జూన్ 09 (వార్తా ప్రభ ప్రతినిధి):** పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు శాసనసభ్యుని కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నుంచి మంజూరైన ఎల్.ఓ.సిలను లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కొటికలపూడి గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాసరావుకు రూ. 1,02,338ల విలువైన ఎల్ఓసీ, ఇబ్రహీంపట్నానికి చెందిన బురద శ్రీరామ్‌కు రూ. 2,24,000ల విలువైన ఎల్ఓసీ అందజేశారు. మొత్తం ఇద్దరు లబ్ధిదారులకు రూ. 3,26,338ల విలువైన ఎల్ఓసీలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారు, కూటమి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ పెద్ద అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వెంటనే ఎల్ఓసీలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్పొరేట్ వైద్యం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో సాయం అందించి ఆదుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసంలో మన పిల్లలు మన భవిష్యత్తు

**-సిడిపిఓ వెంకటలక్ష్మి**



**రౌతులపూడి, జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రౌతులపూడి మండలం, శృంగవరం గ్రామ సచివాలయంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సి. హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, శంఖవరం ప్రాజెక్టు సీడీపీఓ పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "కిషోరి వికాసం" సమ్మర్ క్యాంపెయిన్ లో భాగంగా కౌమార బాలికలు, కౌమారబాల, బాలికలకు వేర్వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జె. విజయ మాట్లాడుతూ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "కిషోరి వికాసం" వేసవి సమావేశాలు మే 1వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికలు, బాలురలో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశాలలో ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసం, విద్య ప్రాముఖ్యత, లైంగిక, ప్రజనన ఆరోగ్యం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ, జీవన నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై గ్రామ మరియు వార్డు స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌమార దశలో ఉన్న బాలబాలికలకు సరైన మార్గదర్శకత్వం అందించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి తోడ్పడటం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన చివరి (సెషన్--12) లో భాగంగా "బాలల గ్రామ సభల ప్రాముఖ్యత మరియు గ్రామ సభల ఉద్దేశాలు అనే అంశంపై అవగాహన కల్పించారు. బాలల గ్రామ సభ అనేది గ్రామంలోని పిల్లలు తమ అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను స్వేచ్ఛగా వ్యక్తపరచుకునే వేదిక అని వివరించారు. ఇందులో పిల్లల విద్య, ఆరోగ్యం, రక్షణ, పరిశుభ్రత, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించబడుతుందని తెలిపారు. అలాగే బాలల గ్రామ సభలు పిల్లల అభిప్రాయాలను తెలుసుకోవడం, బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం, పిల్లల్లో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివరించారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం వంటి సామాజిక సమస్యలపై అవగాహన పెరిగి వాటి నివారణకు పిల్లలు, తల్లిదండ్రులు, సమాజం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌమార బాలబాలికలు, అంగన్వాడీ సిబ్బంది, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఓటరు నమోదు ప్రక్రియలు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి.-ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ఓటరు జాబితా ప్రక్షాళన ప్రక్రియపై కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కూటమి కుటుంబ సభ్యులు క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇన్‌ఛార్జులతో కలిసి ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (స్ ఐ ర్ ) కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పించేలా తప్పులు మరియు డూప్లికేట్ నమోదులను సరిదిద్దేలా కార్యకర్తలు బిఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొత్తగా ఓటు హక్కు పొందిన యువతను గుర్తించి నమోదు చేయించడంతో పాటు, జూన్ 15 నుంచి జూలై 14 వరకు విడుదలయ్యే డ్రాఫ్ట్ ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 15వ తేదీ నుంచి చేపట్టనున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాల్లో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెన్నుపోటుకి రెండేళ్లు" పేరుతో వైకాపా భారీ బహిరంగ సభ

- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్
- నల్ల బెలూన్లు ఎగురవేసి నిరసన
- గత ప్రభుత్వ సంక్షేమానికి, ప్రస్తుత ప్రభుత్వ విధ్వంసానికి వ్యత్యాసాన్ని వివరించిన లబ్ధిదారులు





**విజయవాడ పశ్చిమ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా ద్రోహానికి నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "వెన్నుపోటుకి రెండేళ్లు" పేరిట స్థానిక భవాని పురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ లో గల ఓ ప్రైవేట్ ఫాంక్షన్ హాల్ నందు మంగళవారం నాడు భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైకాపా ముఖ్య నేత, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. సభ ప్రారంభానికి ముందు, ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులతో కలిసి ఆకాశంలోకి నల్ల బెలూన్లను ఎగురవేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైకాపా ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన సామాన్య ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో తమకు చేకూరిన లబ్ధిని, ప్రస్తుత ప్రభుత్వంలో పథకాల నిలిపివేత వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు కన్నీటి పర్యంతమై వివరించారు. గత ప్రభుత్వ సంక్షేమ పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ ప్రజా కంటక పాలనకు మధ్య ఉన్న స్పష్టమైన వ్యత్యాసాన్ని లబ్ధిదారులు ఎండగట్టారు. అనంతరం, గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో జరిగిన సామాజిక, ఆర్థిక, రాజకీయ విధ్వంసాన్ని, అరాచకాలను కళ్ళకు కట్టేలా ప్రదర్శించిన పిపిటి ప్రజెంటేషన్ సభకు వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..."రాష్ట్ర చరిత్రలోనే ఈ రెండేళ్ల కాలం ఒక చీకటి అధ్యాయం. నాడు వైఎస్ జగన్ గారు ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందిస్తే, నేడు కూటమి ప్రభుత్వం ప్రతి వర్గాన్ని వంచిస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారు .రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది, శాంతిభద్రతలు క్షీణించాయి. వైకాపా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడుతుంది. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై మా పోరాటం ఇలాగే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండి రూహుల్లా, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అసిఫ్, మాజీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సహకారభూమి' మనుగడకు సంపూర్ణంగా సహకరిస్తాం

**- సహకార వ్యవస్థకు ఓ దిక్సూచి ఈ పత్రిక**
**- ఆప్కాబ్ చైర్మన్ గన్ని, ఎండీ రామకృష్ణ భరోసా**



విజయవాడ, **జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సహకార రంగం విలువలు, విశిష్టత, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిస్వార్థంగా కృషిచేస్తున్న 'సహకారభూమి' పక్షపత్రికకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (ఆప్కాబ్) అండగా నిలుస్తుందని సంస్థ చైర్‌పర్సన్ గన్ని వీరాంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. రామకృష్ణ భరోసా ఇచ్చారు. సహకారభూమి తృతీయ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను విజయవాడలోని సహకారభూమి జర్నల్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో మంగళవారం ఉదయం గన్ని వీరాంజనేయులు ఆవిష్కరించారు. తొలి ప్రతిని విశిష్ట అతిథిగా హాజరైన నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.ఆర్. చంద్ర మూర్తి, మలి ప్రతిని గౌరవ అతిథి ఆర్.వి. రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా ఆప్కాబ్ చైర్‌పర్సన్ గన్ని మాట్లాడుతూ.. సహకార రంగం బలోపేతానికి ఇటువంటి పత్రికలు అత్యంత అవసరమని చెప్పారు. సహకారభూమి వ్యవస్థాపకులైన సహకారవేత్తలు, సీనియర్ జర్నలిస్టులు, సంఘాలు ఎలాంటి ప్రయోజనాలు ఆశించకుండా, సహకార ఉద్యమం సజీవంగా ఉండాలని, దాని విలువలు సమాజానికి తెలియజేయాలనే మహోన్నత లక్ష్యంతో ఈ పత్రికను నిర్వహిస్తున్నారని కొనియాడారు. సహకార రంగానికి సంబంధించిన సమాచారం, చరిత్ర, విలువలు, స్ఫూర్తిదాయక గాథలను ప్రజలకు చేరవేస్తూ సహకారభూమి ఒక ఉద్యమంలా పనిచేస్తోందని గన్ని కితాబిచ్చారు. సహకారభూమి కార్యాలయంలో సహకార స్ఫూర్తిని ప్రతిబింబించే నినాదాలు, సహకార ఉద్యమ ప్రముఖుల చిత్రాలు, వారి సేవలను ప్రదర్శించిన తీరు తనను ఎంతో ప్రభావితం చేసిందని చెప్పారు. ముఖ్యంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన సహకారోద్యమ సీనియర్ నాయకుడు దాసరి కేశవులును హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. 'సహకారం మన సంస్కృతి - సహజీవనం మన సంప్రదాయం, సంఘశక్తే సహకార శక్తి' వంటి సందేశాలు రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. నేటి డిజిటల్ యుగంలో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గుతున్నా, సహకార రంగానికి సంబంధించిన అవగాహన కల్పించే పత్రికల అవసరం మరింత పెరిగిందన్నారు. సహకార రంగంలో జరుగుతున్న సేవలు, విజయాలు, సవాళ్లు ప్రజలకు తెలియాలంటే సహకారభూమి వంటి వేదికలు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉందని గన్ని చెప్పారు. ఈ నేపథ్యంలో సహకారభూమి పత్రికకు సంస్థాగత మద్దతు అందించే అంశాన్ని ఆప్కాబ్ స్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఆప్కాబ్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డిసిసిబి)లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (ప్యాక్స్) స్థాయిలో పత్రిక విస్తరణకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ అంశాన్ని ఆప్కాబ్ జనరల్ బాడీ సమావేశంలో చర్చించి, సహకారభూమికి సాధ్యమైనంత సహకారం అందించే దిశగా కృషి చేస్తామని గన్ని వివరించారు. సహకార రంగానికి సేవలందిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు అందించగలిగే మద్దతు, సహాయంపై నాబార్డ్ అధికారులతోనూ చర్చిస్తామని తెలిపారు. సహకారభూమి సహకార విలువలను పరిరక్షిస్తూ, రైతులు, మహిళా సంఘాలు, ఉద్యోగులు, మేధావుల్లో సహకార స్ఫూర్తిని పెంపొందించే దిశగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాబోయే తరాల మనస్సుల్లో సహకార భావజాలం నిలిచిపోయేలా పత్రిక చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ ఎడిటర్ అక్బర్ పాషా, న్యూస్ బ్యూరో చీఫ్ కృష్ణ, పత్రిక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పత్రిక డిజిటల్ రూపంలోనూ అందుబాటులోకి రావాలని సూచిస్తూ, అందుకు వ్యయమయ్యే 50 వేల రూపాయలు, పత్రిక కార్యాలయం నిర్వహణకు మరో 10 వేల రూపాయలను వ్యక్తిగత విరాళంగా ప్రకటించి, అక్కడికక్కడే అందజేశారు. గౌరవ అతిథిగా హాజరైన ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. రామకృష్ణ సందేశమిస్తూ.. పత్రిక అన్ని సంఘాలకు చేరాల్సిన అవసరముందని, ఇందుకు ఆప్కాబ్ చేయూతనిస్తుందని చెప్పారు. వెబ్సైట్ రూపకల్పన కోసం ఆయన కూడా సంస్థ తరపున 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా ఆప్కాబ్ అందిస్తుందని భరోసా ఇచ్చారు. విశిష్ట అతిథిగా నాబార్డ్ ప్రతినిధి చంద్ర మూర్తి సందేశమిస్తూ.. సహకారభూమి పత్రిక అత్యవసరంగా డిజిటల్ రూపంలోకి రావాల్సిన అవసరముందన్నారు. పత్రికకు నాబార్డ్ అందించే సాయంపై కూడా ఆలోచన చేస్తామని, తమ సంస్థ నుంచి కూడా సాంకేతిక సహకారం పొందవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వెటరన్ జర్నలిస్ట్ వడ్లమూడి పద్మావతి అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్ట్, పాత్రికేయుల సంఘ నేత చావా రవి సభకు స్వాగతం పలికారు. సీనియర్ సహకరవాదులు, జర్నలిస్టులు జి.ఆంజనేయులు, దాసరి కేశవులు, ఇఫ్కో రవీంద్ర, జి.వి. రంగారెడ్డి, ప్రసాదరెడ్డి, టి.వి. నరసింహారావు, దుర్గరాజు స్వాతి, డి. రామారావు, వై. శ్రీనివాసరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీకే పాడు లో అంగన్వాడీ పిలుస్తుంది

**కిశోరి వికాసంలో తల్లిదండ్రులకు అవగాహన**



**చేజర్ల జూన్ 09 (వార్తాప్రభ)** వేసవి సెలవుల కిషోరీ వికాసంలో భాగంగా మండలంలోని తూర్పు ఖమ్మంపాడు గ్రామం నందు కిశోరి వికాసం నిర్వహించడం జరిగింది. తల్లులు కిశోరీ బాలికలు పిల్లలు ఇందులో పాల్గొన్నారు. సెక్టార్ సూపర్వైజర్ ఎం. పద్మ బాల్య వివాహాల గురించి మరియు హెల్ప్ లైన్ నంబర్ల గురించి కిషోరి బాలికల్లో ఉండే పోషకాహార లోపం రక్తహీనత వ్యక్తిగత శుభ్రత గురించి కిషోరీ బాలికలకు తల్లులందరికి తెలియజేసారు. 18 సంవత్సరాల లోపు ఎక్కడ వివాహం చేసిన చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయకుండా పాఠశాలలకు కాలేజీలకు పంపాలని కోరారు. తల్లిదండ్రులు సహాయ సహకారాలు పిల్లలకు అందించాలని సూచించారు. పిల్లలు బయట వెళ్లినప్పుడు కానీ ఇంట్లో ఉన్నప్పుడు గానీ ఏదైనా వారికి ఆపద వాటిల్లినట్లయితే 1098 నంబర్లకు ఫోన్ చేస్తే సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమం నందు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాల నిండిన ప్రతి బిడ్డను కూడా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని ఆటపాటల ద్వారా మెరుగైన విద్య ఈ కేంద్రాలలో అందుతుందని తల్లులందరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ స్క్రీనింగ్ శిక్షణ



**ఇబ్రహీంపట్నం జూన్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏఐ స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా 6 సంవత్సరాల లోపు చిన్నారుల్లో ఎదుగుదల లోపం ముందస్తు గుర్తింపు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు ఏ ఐ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 0-6 సంవత్సరాల చిన్నారుల్లో ఎదుగుదల లోపాలను ముందస్తుగా గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందించేందుకు ఏఐ( కృత్రిమ మేదస్సు) ఆధారత స్క్రీనింగ్ విధానం పై ఒకరోజు ప్రత్యేక శిక్షణా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే పుష్పలత మాట్లాడుతూ పిల్లల్లో జరిగే 5 ప్రధాన అభివృద్ధి దశలు వాటి అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల గురించి వివరించారు. సడక్ రోడ్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్ చందు మాట్లాడుతూ 0-6 సంవత్సరాలలో పిల్లల్లో వివిధ వయసుల్లో ఉండవలసిన శారీరక మానసిక ఎదుగుదల లక్షణాలు వాటిలో కనిపించే లోపాలను ఎలా గుర్తించాలని అంశాలపై అవగాహన కల్పించారు ఇబ్రహీంపట్నం మండలం ఐసిడిఎస్ సూపర్వైజర్స్ నవచేతన యాప్ ద్వారా ఏఐ స్క్రీనింగ్ నిర్వహించే విధానం పిల్లల వివరాలను యాప్ లో నమోదు చేసే ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు సూపర్వైజర్ మాధవి శివకుమారి. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

**చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు**
**మున్సిపల్ సిబ్బందికి యోగా శిక్ష**



**ఇబ్రహీంపట్నం, జూన్ 09(వార్తా ప్రభ ప్రతినిధి):** యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం సంగమం వద్ద మంగళవారం ఇబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ పాల్గొన్నారు. యోగా గురువు జనార్దన్ సిబ్బందికి యోగాసనాలు, ప్రాణాయామం గురించి అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక దుస్తుల్లో వరుసలుగా కూర్చొని యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ యోగా చేయాలని, యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం చేపడతామని తెలిపారు.

## తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

ఓబుల దేవర చెరువు,: **జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓడి చెరువు మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం, పదోన్నతి పొందిన తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, అల్లాపల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ బోల్లం శివారెడ్డి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉద్యోగరీత్యా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సన్మానం శ్రీసత్యసాయి జిల్లా, పుట్టపర్తిలో జరిగింది.

# భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు

**స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం**
**పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు కాదు.. రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు**
**ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026'**
**ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**




**హైదరాబాద్, జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ, లైఫ్ సైన్సెస్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ వరకు తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమ 4.0 విప్లవంలో భాగంగా దూసుకొస్తున్న ఆటోమేషన్, డీప్-టెక్ సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో కాంప్రహెన్సివ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే సమయంలో... భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి అనేది కేవలం భూమి, మూలధనంపైనే కాకుండా... మేధో సంపత్తి, నాలెడ్జ్ ఎకానమీ ఆధారంగానే సాధ్యమవుతుందన్నారు. అందుకు... పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల శిక్షణకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ ను పూడ్చాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను స్కిల్ క్యాపిటల్ గా మార్చాలనే సంకల్పంతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకెళ్తున్నామన్నారు.

# బీహార్ రోడ్డు ప్రమాద మృతదేహాల తరలింపునకు అధికారులు చర్యలు




**సంగం జూన్ 09(వార్తాప్రభ ప్రతినిధి)** బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు హజరత్తయ్య మృతదేహాలను స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంగం మండల అధికారులు చర్యలను వేగవంతం చేశారు.మృతదేహాలను స్వీకరించి సంగం మండలానికి తరలించేందుకు తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు ఎస్సై భోజ్యా నాయక్ చెన్నై విమానాశ్రయానికి చేరుకున్నారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ మృతదేహాల తరలింపు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అన్ని ప్రక్రియలు పూర్తయిన అనంతరం మృతదేహాలను ప్రత్యేక వాహనంలో సంగం మండలానికి తరలించనున్నారు. ఈ రాత్రికే మృతదేహాలు స్వగ్రామానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ విషాద ఘటనతో సంగం మండలంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకోగా మృతుల కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

**-కలెక్టర్, డీఈవోలకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి**



హైదరాబాద్, జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి) హైదరాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026-27 విద్యా సంవత్సరాలలో ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ ప్రతినిధులు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లాలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో బాగంగా వారి పిల్లల చదువులకు సహకరించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో అనేక మంది జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు 80 శాతం మంది జర్నలిస్టులు వేతనాలు సరిగా లేక నెలవారీ ఆదాయం లేక వారి పిల్లలను చదివించుకోలేక, కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల ఫీజులు కట్టలేకపోతున్నారని,ఈ పరిస్థితిలో జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రాయితీలు అమలు చేయాలని కోరారు. రాబోయే 2026-27 విద్యా సంవత్సరం ఆరంభం అయ్యేనాటికి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ ను కలిసి వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, పి. సంతోష్ కుమార్, అడ్వయిజర్ గోవింద్ నాయక్, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య తదితరులున్నారు. అనంతరం వారు హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈఓ) యాదయ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# ఓ మనిషి

జీవితం అంటే కేవలం
పుట్టడం, పెరగడం, బ్రతకడం
కాదు...
మన కోసం మాత్రమే జీవిస్తే
అది ఒక కథ...
ఇతరుల కోసం కూడా జీవిస్తే
అది ఒక చరిత్ర...
మ
మట్టిలో పుట్టిన మనిషి,
మేడల్లో నివసించినా,
చివరికి చేరేది అదే మట్టి...
ని
నిన్నటి గర్వం,
నేటి సంపద,
రేపటి పేరు ప్రతిష్టలు...
కాలం ముందు
ఒక క్షణం అతిథులే...
షి
శిఖరాలను అధిరోహించడం
గొప్ప కాదు,
కింద పడిన వారిని
చేతి పట్టి లేపడం గొప్ప...
వంద మందిలో
గుర్తింపు పొందడం విజయం
కాదు,
ఒక్కరి కన్నీరు తుడిచి
గుండెల్లో నిలవడం విజయం...
మనిషి సంపాదించిన డబ్బు
అతని వెంట రాదు...
కానీ అతను పంచిన ప్రేమ,
చేసిన సహాయం,
మాట్లాడిన మంచి మాట...
ఎప్పటికీ మిగిలిపోతాయి...
చెట్టు తన ఫలాలను తినదు,
నది తన నీటిని తాగదు,
సూర్యుడు తన వెలుగును
తనకోసం ఉంచుకోడు...
ప్రకృతి మొత్తం
ఇతరుల కోసం జీవిస్తోంది...
అయితే మనిషి మాత్రమే
"నాకేంటి?" అని
అడుగుతున్నాడు...
ఓ మనిషి
ఒక్కసారి "నేను ఎవరికీ
ఉపయోగపడుతున్నాను?"
అని ప్రశ్నించుకో...
ఆ ప్రశ్నకు వచ్చిన సమాధానమే
నీ జీవిత విలువ...
ఎందుకంటే...
పుట్టడం మన చేతిలో లేదు...
చనిపోవడం మన చేతిలో
లేదు...
కానీ మధ్యలో ఎలా జీవించాలో
మాత్రం మన చేతిలో ఉంది...
మనిషిగా పుట్టడం అదృష్టం...
మంచి
మనిషిగా గుర్తుండిపోవడం
మహా అదృష్టం...

**రషీదా బేగం షేక్**



NRI Founder&CEO
RRT NGO
00965 55052029
Rasheedaaab.ra@gmail.com

# ఆనందభాష్పాల అమ్మా నాన్నకు ప్రేమతో!!

● అమ్మానాన్నల కష్టానికి పిల్లల 'టాప్' గిఫ్ట్ ● టెన్త్ టాపర్లచే వారి తల్లిదండ్రులకు ఘన సన్మానం ● ఎంత ఎదిగినా అమ్మానాన్నలను మరువొద్దు ● ఢిల్లీ స్థాయి బాధ్యతల్లోనూ.. సొంత గడ్డపై ప్రేమ ● విద్యార్థులకు రోల్ మోడల్ 'వడ్డేపల్లి రామచందర్' ● 20 ఏళ్ల బంధం.. కష్టకాలంలో తోడు ● పదవులు వస్తాయి.. పోతాయి, మీ ప్రేమే నా ఆస్తి ● కరోనా వేళ నా భర్తే నాకు దేవుడు ● బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి






**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** రామగుండం నియోజకవర్గ గడ్డపై భావోద్వేగాలు వెల్లువెత్తిన వేళ, పదవ తరగతి టాపర్ల ప్రతిభను కొనియాడుతూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మా నాన్నకు ప్రేమతో" పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం అశేష జనవాహిని మధ్య కంటిపాపలాంటి జ్ఞాపకంగా నిలిచిపోయింది. ముఖంపై చిరునవ్వు, గుండెల్లో కాస్త భావోద్వేగం దాచుకుని మైక్ అందుకున్న సంధ్యారాణి.. తన ప్రాణసమానులైన ప్రజలకు, ఆడపడుచులకు, రేపటి భవిష్యత్తును మోసుకొచ్చిన విద్యార్థులకు హృదయపూర్వక వందనాలు అర్పిస్తూ, "మనం ఏ స్థాయికి ఎదిగినా నడిపించే శక్తులు జన్మనిచ్చిన అమ్మ, నూరేళ్ల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే నాన్న మాత్రమేనని, నేటి పిల్లల విజయం వెనుక ఆ తల్లి కన్నీళ్లు, తండ్రి కష్టాలు దాగున్నాయని" సెంటిమెంట్‌ను పండించారు. ఈ అద్భుతమైన వేదికకు సరికొత్త ఐకానిక్ హుందాతనాన్ని తెచ్చిన ముఖ్య అతిథి, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ ప్రయాణం పిల్లలకు ఒక రోల్ మోడల్ అని, ఢిల్లీ స్థాయిలో సమాజ వెనుకబడిన వర్గాల గొంతుకగా నిలుస్తూ మన ప్రాంత పిల్లలను దీవించడానికి రావడం తమ అదృష్టమని ఆమె కొనియాడారు. కేవలం ఎన్నికల కోసమో, పదవుల కోసమో కాకుండా.. ఈ మట్టితో, ఇక్కడి ప్రజలతో గత 20 సంవత్సరాలుగా ఒక కూతురిగా, అక్కగా, చెల్లెలిగా సాగుతున్న తన పేగు బంధాన్ని గుర్తుచేసుకుంటూ సంధ్యారాణి కాస్త ఎమోషనల్ అయ్యారు. ఆనాడు కరోనా మహమ్మారితో ప్రపంచం వణికిపోతూ, కన్నవారిని ముట్టుకోవడానికి కూడా జనం భయపడిన చీకటి రోజుల్లో, ప్రాణాలకు తెగించి తాను చేసిన సేవలు పబ్లిసిటీ కోసం కాదని.. ఒక మహిళగా, తల్లిగా తన బాధ్యతగా భావించి చేశానని, ఆ క్లిష్టసమయంలో తన భర్త "కందుల పోషం" అందించిన తోడ్పాటు వల్లే ఆయన తనకు దేవుడిగా నిలిచారని కళ్లల్లో తడితో వివరించారు. ఆ అచంచలమైన నమ్మకమే నేడు తనను బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా మీ ముందు నిలిపిందని, పదవులు వస్తుంటాయి పోతుంటాయి కానీ.. ఈ 20 ఏళ్లలో తాను సంపాదించుకున్న అతిపెద్ద ఆస్తి ప్రజల ప్రేమేనని స్పష్టం చేశారు. టెన్త్ క్లాస్ అనేది జీవితంలో ఒక మైల్‌స్టోన్ మాత్రమేనని, రేపు పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు లేదా దేశాన్ని నడిపించే లీడర్లుగా ఏ లగ్జరీ కార్లలో తిరిగినా.. చేతులు అరిగేలా పనిచేసిన అమ్మానాన్నలను గుండెల్లో పెట్టుకోవడమే అసలైన గిఫ్ట్ అని మోడర్న్ యూత్‌కు హితవు పలికారు. పిల్లలకు చదువుతో పాటు సంస్కారాన్ని ఇవ్వాలని తల్లిదండ్రులను కోరుతూ, ఈ రోజు తామిచ్చే జ్ఞాపికలు కేవలం షీల్డ్‌లు కావు.. మీ భవిష్యత్తుకు గ్రీన్ సిగ్నల్స్ అని, పెద్దల ఆశీస్సులతో ఈ కందుల సంధ్యారాణి సామాజిక సేవ ఇలాగే కొనసాగుతుందని ప్రకటిస్తూ.. "జై హింద్.. భారత్ మాతా కీ జై" అంటూ కార్యక్రమంను ఉర్రూతలూగించారు.

# విద్యే సమాజ మార్పుకు శక్తివంతమైన ఆయుధం





## విక్రమ సింహపురి స్నాతకోత్సవ సభలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర

**నెల్లూరు జూన్ 09 (వార్తాప్రభ)** ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించగల అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అని నెల్సన్ మండేలా చెప్పిన సందేశాన్ని గుర్తుచేస్తూ విద్యార్థులు తమ విద్యను వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ శ్రేయస్సుకు వినియోగించాలని రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.మంగళవారం విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో నిర్వహించిన 10, 11, 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి ప్రొఫెసర్ గోబర్ధన్ దాస్ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్‌లకు విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన గౌరవ డాక్టరేట్లపై అభినందనలు తెలిపారు.అలాగే డిగ్రీలు పీజీ పట్టాలు పీహెచ్‌డీలు మరియు స్వర్ణ పతకాలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం గత పదిహేడు సంవత్సరాలుగా నాణ్యమైన విద్య, పరిశోధన సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ ప్రశంసించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ ( ఎన్ ఎ ఎ సి ) నుంచి 3.23 సీజీపీఏతో ఏ గ్రేడ్ పొందడం గర్వకారణమన్నారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ( పిఎం ఉష) కింద రూ.20 కోట్ల నిధులు మంజూరుకావడం డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను తెరిచిందన్నారు.ఈ నిధుల ద్వారా పరిశోధన మౌలిక సదుపాయాల అభివృద్ధి డిజిటల్ విద్య మరియు విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కాలేజ్-టు-విలేజ్ ల్యాబ్-టు-ల్యాండ్ వంటి కార్యక్రమాలను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్న గవర్నర్ ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు.కరుణ నిజాయితీ వినయం పరస్పర గౌరవం వంటి విలువలను జీవితాంతం పాటించాలని పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించండి. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు గుర్తింపు విజయాలను తిరిగి అందిస్తుంది అని పేర్కొన్నారు. యువత పెద్ద కలలు కనాలని పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని ప్రోత్సహించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న "గో గ్రీన్" కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ చర్యలు సౌరశక్తి వినియోగం స్మార్ట్ తరగతి గదులు ఆర్ ఎఫ్ ఐ డి ఆధారిత గ్రంథాలయ సేవలు వంటి కార్యక్రమాలను గవర్నర్ ప్రశంసించారు.విద్యా రంగం మరియు పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు సెమినార్లు సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు.చివరిగా పట్టభద్రులందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు తమ జ్ఞానం నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంఎల్సీ బీద రవిచంద్ర ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో కుండపోత.. తెలంగాణకు భారీ వర్ష సూచన..




**హైదరాబాద్ , జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్నాయి. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం జోరుగా వర్షం కురిసింది. కూకట్ పల్లి, కేపీహెచ్ బీ కాలనీ, మియాపూర్, హైటెక్ సిటీ, చందానగర్, ముషీరాబాద్, లక్డీకాపూల్, సరూర్‌నగర్, కోఠి, అబిడ్స్, నారాయణగూడ, హిమాయత్‌నగర్, బాగ్ లింగంపల్లి, రామ్ నగర్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రజలు వర్షంలోనే తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు రానున్న రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.హైదరాబాద్ లోని అంబర్ పేట్ లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. రోడ్లపై వర్షపు నీరు వచ్చి చేరింది. దాంతో పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోయింది. స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా చే నెంబర్ చౌరస్తా, శ్రీ రమణ చౌరస్తా, అలీ కేఫ్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రస్తుతం ట్రాఫిక్ ను క్లియర్ చేసే పనిలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు. అటు ఈదురు గాలుల ధాటికి రామ్ నగర్ వీఎస్టీ రోడ్డు, హైదర్ గూడ తదితర ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయి. దాంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇక ముషీరాబాద్ తో పాటు నగరంలోని పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని నాలా విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

● అధికారులకు పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశం. ● బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ మరియు అధికారులతో కలిసి ఎంపీ పర్యటన







**శేరిలింగంపల్లి,జూన్ 9 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని విడియా కాలనీ,ఎఫ్‌సీఐ కాలనీల్లో చేపడుతున్న నాలా పనులపై స్థానికుల అభ్యర్థన మేరకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి ఎం.రవికుమార్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు.ప్రస్తుతం చేపడుతున్న నాలా పనుల వల్ల భవిష్యత్తులో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, ఇప్పటికే ఉన్న నాలాను విస్తరించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఈ నేపథ్యంలో అధికారులు,కాలనీవాసులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించిన నాయకులు సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విడియా కాలనీ,ఎఫ్‌సీఐ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పునరాలోచించి తగిన పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు.నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలకు అనుకూలంగా కాకుండా ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కమిషన్లు లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని అన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచించారు.2023లో నాలా పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పుడు కొత్తగా ప్రగతి ఎన్‌క్లేవ్,టాకీ టౌన్ రోడ్, విడియా కాలనీ,ఎఫ్‌సీఐ పార్క్ మీదుగా పనులు చేపట్టాల్సిన అవసరంపై పునరాలోచన చేయాలని వారు కోరారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలని,ప్రజా వ్యతిరేక నిర్ణయాలను సహించబోమని హెచ్చరించారు.కాలనీవాసులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ ప్రతినిధులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇంట్లో కిలోల కొద్ది బంగారం..

## ఏసీబి రైడ్స్ లో విస్తుపోయే విషయాలు



**హైదరాబాద్ , జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటను అవినీతి నిరోధక శాఖ మరింత ఉధృతం చేసింది. తాజాగా రోడ్లు, భవనాల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ పై పంజా విసిరింది.హైదరాబాద్ మాదాపూర్ లోని ఆయన నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన దాదాపు 15 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఇవాళ ఉదయం నుంచి మెరుపు దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారంతో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారులకు మోహన్ నాయక్ అక్రమార్జన చిట్టా చూసి అవాక్కయినట్లు తెలుస్తోంది.

**3 కిలోల బంగారం** ఈ తనిఖీలపై ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన ఏసీబీ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మోహన్ నాయక్ నివాసంలో జరిపిన సోదాల్లో ఇప్పటివరకు భారీ ఎత్తున నగదు, బంగారం, మరియు ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. లెక్కల్లో చూపని రూ.60 లక్షల నగదుతో పాటు కిలో బంగారు ఆభరణాలు, 15 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీటితో పాటు హైదరాబాద్, నిజామాబాద్ పరిసర ప్రాంతాలలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన వ్యవసాయ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే, ఇంట్లో లభించిన మొత్తం బంగారం బరువు సుమారు 3 కిలోల వరకు ఉంటుందని తెలుస్తోంది.

**అధికారాన్ని అడ్డం పెట్టుకుని** మోహన్ నాయక్ తన అధికారిక హోదాను అడ్డం పెట్టుకుని ఆర్ అండ్ బీ శాఖలో టెండర్లు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ల దగ్గర నుండి కమీషన్ల రూపంలో భారీగా వెనకేసినట్లు చాలా కాలంగా ఆరోపణలు ఉన్నాయని డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో మోహన్ నాయక్ ఆర్థిక లావాదేవీలపై చాలా రోజులుగా రహస్యంగా నిఘా పెట్టామని పక్కా సమాచారంతో తాజాగా సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం మోహన్ నాయక్ నివాసంలో సోదాలు ఇంకా ముగియలేదు. తనిఖీలు పూర్తిగా ముగిసే సమయానికి ఈ అవినీతి తిమింగలం ఆస్తుల విలువ ఏ రేంజ్ కు చేరుకుంటుందనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన బిజెపి నాయకులు



గుడివాడ,జూన్ 9 (వార్తాప్రభ) : గ్రామాల్లోని శ్రామికుల కోసం కేంద్రం రూపొందించిన బృహత్తరమైన కార్యక్రమం ఉపాధి హామీ పథకం జూలై ఒకటో తారీకు నుంచి విబిజి రాంజీ పథకంగా మారిందని బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్ పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలంలోని దొండపాడు శివారు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను బిజెపి నాయకులు పరిశీలించినారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వారితో కలిపి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారితో కలిపి సంతోషం వ్యక్తం చేశారు గ్రామాల్లో పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి సంవత్సరానికి వంద రోజులు పని దినాలు కల్పించాలని జూలై ఒకటో తారీకు నుంచి 125 రోజులు పని దినాలు కల్పిస్తుందని పనులు చేసిన వెంటనే సకాలంలో కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఒకవేళ ఏదైనా పరిస్థితుల వల్ల లేట్ అయితే వడ్డీతో సహా చెల్లించే బాధ్యతను కేంద్రం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా కార్యదర్శి జి పని కుమార్ పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్స్ కు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

### -పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మర్రి ప్రభాకర్



విజయవాడ,జూన్ 9 (వార్తాప్రభ) : ఇన్ సర్వీస్ టీచర్స్ కు ప్రత్యేక టెట్ నిర్వహించాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మర్రి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం రావటానికి అహర్నిశలు శ్రమించి, అహోరాత్రులు నిద్రాహారాలు మానుకుని చదివి, ప్రభుత్వం నిర్వహించిన అర్హత పరీక్షలో, మెరిట్ సాధించి, ఉపాధ్యాయ ఉద్యోగం పొంది, ఉద్యోగంలో నియమితులయి, గత 20,30 సంవత్సరాలుగా భోధన చేస్తూ, భోధనానుభవం గడించి, ఎందరో, విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతూ, మారుతున్న కాలానికి, సిలబస్ కి, అనుగుణంగా, అనేక వృత్యంతర శిక్షణలు నిత్యం పొందుతున్న ఉపాధ్యాయులందరు, టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ అయితేనే, ఉద్యోగాలు ఉంటాయానే విషయానికి ముడిపెట్టినప్పటికి, ఈ విషయం అసంబద్ధమయినప్పటికి, గౌరవ సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ, టెట్ పాస్ అయ్యేటందుకు,సర్వీస్ లో,ఉన్న ఉపాధ్యాయులకు, సంవత్సరానికి రెండు సార్లు, అందరికి ఒకే రకంగా, పాస్ మార్కులు ఉండేలా ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించమని ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పక్షాన, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు పి.ఆర్.టి.యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మ్రరి.ప్రభాకర్ విజయవాడలో జరిగిన కార్యక్రమంలో తెలిపారు.

## చిన్నారి అనారోగ్యంతో వెలుగులోకి వచ్చిన దారుణ ఘటన



చంద్రగిరి,జూన్ 9 (వార్తాప్రభ) : చంద్రగిరిలో ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగినట్లు ఆరోపణలు వెలుగులోకి రావడంతో స్థానికంగా కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించి 16 సంవత్సరాల మైనర్ బాలుడిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, బాలిక అస్వస్థతకు గురికావడంతో ఆమెను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. చిన్నారికి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు అనుమానాస్పద పరిస్థితులను గుర్తించి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది. అనంతరం ఘటనపై విచారణ ప్రారంభమైంది.బాలిక కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలుడి ఇంటికి వెళ్లి ప్రశ్నించగా, తమను బెదిరించినట్లు వారు పేర్కొన్నారు. అలాగే నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మైనర్ గంజాయి వినియోగించే యువకుల బృందంతో సంబంధాలు కలిగి ఉన్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు.తమ కుమార్తెకు జరిగిన అన్యాయం మరొక చిన్నారికి జరగకుండా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. చిన్నారుల భద్రతకు ముప్పుగా మారుతున్న గంజాయి వినియోగం మరియు అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన చంద్రగిరి పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వైద్య నివేదికలు, బాధితురాలి వాంగ్మూలం తదితర ఆధారాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు.

## గుడివాడలో 1,500మందితో యోగాంధ్ర...



గుడ్లవల్లేరు,జూన్ 9 (వార్తాప్రభ) : గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్, జేసీ ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని 1,500 మందితో నిర్వహించ నున్నామని గుడివాడ డివిజన్ డెవలెప్మెంట్ ఆఫీసర్(డీడీఓ) సునీతా శర్మ మంగళవారం విలేకరులకు తెలిపారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన ఆమె మాట్లాడుతూ బుధవారం ఉదయం 5.30గంటలకు ఆటో వర్కర్లు, లారీ ఓనర్ల అసోసియేషన్ వారు 400మంది, గుడివాడ అర్బన్ మెప్మా నుంచి 500మంది మహిళలు, గుడివాడ చుట్టుపక్కలున్న గ్రామ పంచాయితీల నుంచి 400మంది ఉద్యోగులు, మున్సిపాలిటీ నుంచి 250మంది ఉద్యోగులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఈ యోగాంధ్రలో పాల్గొనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను గ్రామ, మండల, జిల్లా స్థాయిలు పూర్తయ్యాక 20వ తేదీన రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బిజి.. ఫ్లైఓవర్ సమీక్ష నుంచి ప్రజా దర్బార్ వరకు బిజీ..





గుడివాడ,జూన్ 9 (వార్తాప్రభ) : ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్దే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి నాయకత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో నేషనల్ హైవే డీఈ సత్యనారాయణ, ఏఈ శరత్ చంద్రలతో రైల్వే గేట్లపై నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే, వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో గుడ్ మెన్ పేట పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులకు సూచించారు. గుడివాడ రైల్వే గేట్ల వద్ద దశాబ్దాలుగా ఉన్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపే ఈ ఫ్లైఓవర్ పనులు నిర్దేశించిన గడువులోపు చెయ్యాలని అధికారులకు స్పష్టం చేశారు. తరువాత నియోజకవర్గంలోని నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్ మండలాలకు చెందిన పలువురు బాధితులు సీఎంఆర్ఎఫ్ అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే వెంటనే ఆన్లైన్ ప్రక్రియ చేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. గుడివాడ మార్కెట్ సెంటర్లో ఆక్రమణలు తొలగించాలంటూ అధికారులు నోటీసులు ఇచ్చారని, తమకు సహాయం చేయాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వారికి చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇతర రోజుల్లో గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్ర బాబు నాయకత్వంలో మేమంతా పని చేస్తున్నాం అని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, జిల్లా నాయకులు పాలంకి సారథి, గుడివాడ రూరల్, నందివాడ మండలాల టీడీపీ అధ్యక్షులు వాసే మురళి, దానేటి సన్యాసిరావు, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు సూరే గాంధీ, అంగడాల సతీష్, జనసేన నాయకులు సాయన రాజేష్, వేమూరి త్రినాథ్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కృష్ణారావు తదితరులు పలు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే రామును కలిశారు.

## గుడివాడలో వామపక్షాల ఆందోళన పెట్రో, డీజిల్, గ్యాస్ ధరల తగ్గింపు డిమాండ్

### -విజయవాడ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద రాస్తారోకో.. ట్రాఫిక్ స్తంభన..



గుడివాడ,జూన్ 9 (వార్తాప్రభ) : పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్జీ, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం గుడివాడలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. వామపక్ష శ్రేణులు పట్టణంలో ర్యాలీ చేసి విజయవాడ రోడ్డు ఫ్లైఓవర్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్ స్తంభించింది. పెరిగిన నిత్యావసర ధరలు, పెట్రో ఉత్పత్తుల ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. సిపిఎం సిపిఐ నాయకులు ఆర్ సి పి రెడ్డి, గూడపాటి ప్రకాష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. "మోడీ ప్రభుత్వం పన్నుల రూపంలో 65 లక్షల కోట్లు ప్రజల నుంచి వసూలు చేసిందన్నారు. పెట్రో, డీజిల్లో రాష్ట్రం 30-35 రూపాయలు, కేంద్రం 20 రూపాయలు పన్ను వసూలు చేస్తుందని మండిపడ్డారు. యుద్ధ సమయంలోనూ గ్యాస్, పెట్రో, డీజిల్ కొరత లేదని కేంద్రమే చెప్పిందని, మరి రేట్లు ఎందుకు పెంచుతున్నారని నిలదీశారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై మౌనంగా ఉన్నాయని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 10 వామపక్ష పార్టీల పిలుపు మేరకు ఈ నిరసన చేపట్టామని, పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సమరం, ఐద్వా కార్యదర్శి రజిని, ప్రజా సంఘాల నాయకుడు పంతగాని సురేష్, వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎగుమతి దారుల అవగాహన సదస్సు




విశాఖపట్నం,జూన్ 9 (వార్తాప్రభ) : కొత్త గా ప్రారంభించిన ఎగుమతి ప్రోత్సాహక మిషన్పై దృష్టి సారించి, విశాఖపట్నంలోని జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) కార్యాలయం ఆధ్వర్యంలో ఈరోజు విశాఖపట్నంలోని నోవోటెల్ హోటల్ లో "ఎగుమతిదారుల అవగాహన సదస్సు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వాణిజ్య డైరెక్టర్ జనరల్ (డీజీఎఫ్టీ) శ్రీ లవ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ఎగుమతిదారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాలు, ఈసీజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశ ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేయడం, అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన పెంచడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీజీఎఫ్టీ, ఈసీజీసీ, ఎమ్ఎస్ఎమ్ఈ కార్యాలయాల నిపుణులు పలు సాంకేతిక అంశాలపై వివరణాత్మక ప్రసంగాలు చేశారు. ప్రపంచ మార్కెట్లలో భారతీయ ఉత్పత్తుల భాగస్వామ్యాన్ని పెంచడానికి డీజీఎఫ్టీ పథకాలను ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకోవాలో వారు వివరించారు.

## చిన్నారుల సమగ్రాభివృద్ధికి ఏ ఐ సాంకేతికత వినియోగం




చంద్రగిరి,జూన్ 9 (వార్తాప్రభ) : మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు చంద్రగిరి పరిధిలో " ఏ ఐ-ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్" అంశంపై మండల స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం రంగంపేట జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించారు. చంద్రగిరి మండలంలోని అన్ని అంగన్వాడీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, వివిధ వ్యాధులు, రక్తహీనత, విటమిన్ లోపాలు, వినికిడి సమస్యలు, చూపు లోపాలు తదితర ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చుని వివరించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.సీడీపీఓ పీఆర్ ప్రదీప మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా దేశ భవిష్యత్తుకు పునాదులైన చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 0-6 సంవత్సరాల పిల్లలకు సంబంధించిన ఏ ఐ- ఈ సి డి స్క్రీనింగ్ విధానం, దాని ద్వారా లభించే ప్రయోజనాలు, తల్లిదండ్రులకు అందించాల్సిన అవగాహన, యాప్ ద్వారా లబ్ధిదారులకు చేరవేయాల్సిన సేవలపై విపులంగా వివరించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్, వీడియో సందేశాల ద్వారా ఏ ఐ- ఈ సి డి స్క్రీనింగ్ ప్రక్రియ, పిల్లల ఎదుగుదలలో దీని ప్రాధాన్యత, డిజిటల్ సాంకేతికత వినియోగంపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్లు ఉషారాణి, తులసి, ధనలతో పాటు చంద్రగిరి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీదేవి పోలేరమ్మ జాతర మహోత్సవాలు..

● పట్టువస్త్రాలు సమర్పించిన ఆలయ ధర్మకర్త యం. రాజుబాబు





ధవళేశ్వరం,జూన్ 9 (వార్తాప్రభ) : ధవళేశ్వరంలోని శ్రీ శ్రీదేవి పోలేరమ్మ వారి జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడ్డాయి. జూన్ 7 నుండి 9వ తేదీ వరకు జరిగిన ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర మహోత్సవాల్లో భాగంగా జూన్ 7, 8 తేదీలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జూన్ 9వ తేదీన ప్రధాన జాతర ఉత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఉదయం 8 గంటలకు ఆలయ ధర్మకర్త యం. రాజుబాబు యం. సాయి లక్ష్మీ దంపతులు పట్టువస్త్రాలు, ఆభరణాలను ఘన ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త యం. రాజుబాబు మాట్లాడుతూ ఉదయం నుంచే భక్తులు బోనాలు, మొక్కుబడులతో పెద్ద సంఖ్యలో ఆలయానికి రావడం జరిగిందని, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. ధవళేశ్వరం మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.మధ్యాహ్నం 3 గంటలకు పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా గోదారమ్మ వద్దకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త యం. రాజుబాబు సతీమణి యం. సాయి లక్ష్మీ ఆధ్వర్యంలో మహిళలకు పసుపు, కుంకుమ, గాజుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి డప్పుల వాయిద్యాలు, కోలాటాలు, సాంప్రదాయ కళారూపాలు, వివిధ వేషధారణలు, నృత్య ప్రదర్శనలు మరియు విద్యుత్ దీపాలంకరణల నడుమ జాతర ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. ఈ ఊరేగింపు జాతరకు వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.జాతర మహోత్సవాల విజయవంతం గా నిర్వహించిన శ్రీ శ్రీదేవి పోలేరమ్మ కమిటీ సభ్యులకు, సహకరించిన గ్రామ పెద్దలు, భక్తులు, దాతలకు ఆలయ ధర్మకర్త యం. రాజుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలో విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శన






హనుమాన్ జంక్షన్,జూన్ 9 (వార్తాప్రభ) : పాడిరైతు సంక్షేమం మన మతం-అలుపెరగని సేవ- మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా, మంగళవారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని ఆర్ ఎస్ .పురం , బొమ్ములూరు లోని సొసైటీ లను విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు.పాడి రైతుల తో సమావేశమైన అనంతరం వెటర్నరీ క్యాంప్ ను పరిశీలించారు. తదనంతరం బాపులపాడు లో వీరమాచినేని నాగయ్య డైరీ ఫామ్ ను సందర్శించి జీఎస్ టి కిట్టుల ద్వారా పశువుకు చూడి నిర్ధారణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రొక్యూర్మెంట్ జి ఎం పారి హాజర్వెల్,వెటర్నరీ ఇంచార్జ్ ప్రసాద్ లింగం, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు,సంఘ అధ్యక్షులు ఎనికేపల్లి వెంకట నారాయణ, కత్తుల జయరాజు,వెటర్నరీ సిబ్బంది,సంఘ పాలకవర్గ సభ్యులు,సూపర్వైజర్లు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## జూన్ 13 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### -పోస్టర్ విడుదల చేసిన బేరి రామచంద్ర యాదవ్



పరిగి, జూన్ 9 (వార్తాప్రభ) : భవన కార్మికుల సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి అనంతయ్య నివాసం దగ్గర మంగళవారం ఉదయం 11 గంటలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ బహుజనుల ఆరాధ్య దైవము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు నిర్వాహక కమిటీ సభ్యులు ఉప్పరి కృష్ణయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.అనంతయ్య , గంట సుదర్శన్ తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ జయంతుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్, ఓయూ విద్యార్థి లీడర్ ఎం కుమార్ అరుణ్ కుమార్ నాగరాజు, లక్ష్మీదేవిపల్లి గోవు సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్ మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ నెల 13 - 06-2026 నాడు మాటు గూడెం గ్రామానికి పూడూరు మండల్ వికారాబాద్ జిల్లా సాయంత్రం నాలుగు గంటలకు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందనీ, విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులేనని కార్యక్రమానికి పాల్గొనాలని కోరారు.

## ఘనంగా "మరియమ్మ తల్లి " 3 వ మహోత్సవం..

● ప్రత్యేక పార్థనలు చేసిన ఫాదర్ కామ క్రీస్తు రాజు







పెనుగంచిప్రోలు,జూన్ 9 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు తూర్పు బజారు ఆర్ సి యం చర్చి వద్ద గత మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన మరియమ్మ తల్లి 3వ మహోత్సవ వేడుకలు ఆమె భక్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముచ్చింతాల విచారణ ఆర్ సి యం గురువు పాధర్ కామ క్రీ స్తూ రాజు ప్రత్యేక పార్థనలు నిర్వహించిన్నారు.. మరియమ్మ తల్లి విగ్రహానీ మహిళా భక్తులు భుజాలపై ఎత్తు కొన్ని మాలపల్లి విధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం 5 వందల మందికి అన్నదాన కార్యక్రమాని పాధర్ కామ క్రీ స్తూ రాజు ప్రారంభించిన్నారు.ఈ కార్యక్రమంలో విచారణ స్వ దేశీ మాస్ట్రారు కోలకాని అర్జున రావు పిటర్,పారా ఏసు బాబు,మాస్టార్ తుమ్మల మహేష్, పారా యేసుబాబు,సంఘ పెద్దలు పంద్రకోల, శ్రీనివాసరరావు, గుజ్జర్లపూడి, ఉదయ బాబు, తుమ్మల రమణ,తుమ్మల శ్రీను, కలక సురేష్,గుంద్ర సాయి. రాజ్ కాపూర్, తుమ్మల రఘు,వరకాల రమణ,"మరియదళ "సభ్యులు గుంద్ర అరిటమ్మా , జాల సరస్వతి, వరకాల మేరీ, గుంద్ర లూర్దుమ్మా, కోలకాని సరోజినీ,తుమ్మల కుమారి,( మేరీ ) తుమ్మల అన్నమ్మ, గుజర్లపూడి రాంబాయి, తుమ్మల, లీల తదితరులు పాల్గొన్నారు..

# ఇంకుడు గుంటలపై అవగాహనకై ప్రత్యేక వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**● అపార్ట్‌మెంట్ల వద్దకు వెళ్లి పోస్టర్లు అంటించి జల చైతన్య సందేశం అందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,జూన్ 9 (వార్తాప్రభ) :** పట్టణంలో భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ విప్ మరియు స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య రూపొందించిన "ప్రతి అపార్ట్‌మెంట్‌కు -- ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంట" జల చైతన్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు.రైతుపేటలోని కాకతీయ స్కూల్ నూతన భవన ఆవరణలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల సమక్షంలో ఈ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజల్లో జల సంరక్షణపై చైతన్యం కలిగించే విధంగా పోస్టర్ రూపకల్పన చేసి అందించిన కత్తురోజు శ్రీనివాసాచారి ని తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా అభినందించారు. పట్టణ విస్తరణ, పెరుగుతున్న జనాభా, భూగర్భ జలాల పరిరక్షణ అవసరాన్ని వివరిస్తూ ప్రతి అపార్ట్‌మెంట్‌లో తప్పనిసరిగా ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వర్షపు నీటిని భూమిలోకి పంపడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని వివరించారు.శాసనసభ్యురాలే స్వయంగా తమ వద్దకు వచ్చి పోస్టర్ అంటించి అవగాహన కల్పించడం పట్ల అపార్ట్‌మెంట్ వాసులు ఆశ్చర్యంతో పాటు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఉద్యమంలో భాగస్వాములై తమ అపార్ట్‌మెంట్‌లలో ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తామని హామీ ఇచ్చారు.

# ముగిసిన ఆరు రోజుల ఎఫ్ఎల్ ఎన్ శిక్షణ తరగతులు







**విజయవాడ(పటమట),జూన్ 9 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలో ఆరు రోజుల నుంచి నిర్విరామంగా జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్(ఖీూచీ) శిక్షణ కార్యక్రమాలు ఆఖరి రోజు మంగళవారం ముగిశాయని సమగ్ర శిక్ష జిల్లా ఆడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్ రమేష్ బాబు తెలిపారు.జిల్లాలో మొత్తం ఏడు వెన్యూ లలో 1వ తరగతి బోధించే ఉపాధ్యాయులు 854 మంది గాను విజయవాడలోని పడమట, గొల్లపూడి, మైలవరం, విసన్నపేట, తిరువూరు, నందిగామ మరియు జగ్గయ్యపేటలలో ఈ శిక్షణ కార్యక్రమాలు 6 రోజులు పాటునిర్వహించటం జరిగిందన్నారు.ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున 20 మండలాలకు గాను 60 మంది డిఆర్పి లతో, ప్రతి వెన్యూలో ఒక ఇన్చార్జి కి రిసోర్స్ పర్సన్స్ తో ఈ శిక్షణ ఆక్టివిటీ బేస్ మోడ్ లో నిర్వహించడం జరిగిందని రమేష్ బాబు వెల్లడించారు.విద్యార్థు లకు కృత్యాధార బోధనల తో, నూతన టెక్స్ట్ బుక్ లకు సంబంధించిన అంశాలను, సామర్థ్యా లకు సంబంధించిన ఉపాధ్యాయులకు నేర్పి తద్వారా పాఠశాలలో ఇంప్లిమెంట్ చేయుటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.పటమట లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్.చంద్రకళ, స్టేట్ అబ్జర్వర్ సిహెచ్. వెంకటరమణ,స్టేట్ ఎఫ్ ఎల్ ఎన్ కోఆర్డినేటర్లు ప్రతిష్ట కుసుమాలు పర్యవేక్షించి తమ విలువైన సందేశాన్ని అందజే శారని తెలిపారు.

# పంట సంరక్షణ అవగాహన ప్రచార సదస్సు



**కోడూరు, జూన్ 9 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల వారు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సమన్వయంతో కేత్ బచావో అభియాన్ (పంట సంరక్షణ ప్రచార కార్యక్రమము) అనే అవగాహన కార్యక్రమాన్ని కోడూరు మండలంలోని ఉల్లిపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే వి కే శాస్త్రవేత్త డా.యం.వెంకట లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధిక మోతాదు లో రసాయన మందుల వినియోగించడం ద్వారా నేల కలుషితం అవుతుందని, భూసారాన్ని కాపాడుకోవడానికి పచ్చ రొట్ట ఎరువుల వినియోగం, జీవన ఎరువుల వినియోగ చేపట్టాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయ సహాయ సంచాలకులు జై. జయప్రద, మాట్లాడుతూ, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల ముఖ్య ఉద్దేశం మరియు పురుగు మందుల వినియోగించడం కూడా తగ్గించుకుని అవశేష రహిత పంట ఉత్పత్తులను పొందాలని తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి ఎం. శ్రీధర్ ఎరువుల యాప్ గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో , వి.ఏ.ఏ నాగ వెంకటేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎన్ ఎఫ్ ఎఫ్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించండి

### -జాయింట్ కలెక్టర్ నవీన్.



**చల్లపల్లి/అవనిగడ్డ,జూన్ 9 (వార్తాప్రభ) :** ఎన్ ఎఫ్ ఎఫ్ యాప్ ద్వారా పారదర్శకంగా ఎరువులు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ నవీన్ ఆదేశించారు.చల్లపల్లి మండలం లక్ష్మీపురం -1 రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం సందర్శించిన ఆయన ఖరీఫ్ పంట కాలంలో ఎన్ ఎఫ్ ఎఫ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సన్నాహక ఏర్పాట్లు పరిశీలించారు.ఎరువుల వినియోగానికి ముందే రైతులందరూ యాప్ లో రిజిస్టర్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి, మార్క్ ఫెడ్ డిఎం మురళీ కిషోర్, మండల వ్యవసాయ అధికారి కె.మురళీకృష్ణ ,వివిఎలు నిహారిక,యువ శ్రీ పాల్గొన్నారు.

# చింతకాయల విజయ్ కు అభినందనలు తెలిపిన తెదేపా నేతలు..

**పెనుగంచిప్రోలు, జూన్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యునిగా చింతకాయల విజయను ప్రకటించినందుకు పెనుగంచిప్రోలు గ్రామం కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి న మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లపునేని కొండ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు లగడపాటి ప్రవీణ్ అభినందనలు తెలిపినారు

# జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ఆకస్మిక తనిఖీ



**గన్నవరం,జూన్ 9 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని కానుమోలు గ్రామ గ్రంథాలయాన్ని ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ శ్రీ ఎం.ఎస్. బేగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలు, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు నమోదు పుస్తకాలు మరియు నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఇటీవల గ్రంథాలయంలో విజయవంతంగా నిర్వహించిన సమ్మర్ క్యాంపు కార్యక్రమాల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు నిర్వహించిన పుస్తక పఠనం, కథా వాచనం, చిత్రలేఖనం, వ్యాసరచన, వ్యక్తిత్వ వికాసం వంటి కార్యక్రమాలను అభినందించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులు, యువత మరియు చిన్నారుల సర్వతోముఖ అభివృద్ధికి కేంద్రాలుగా మారాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి గ్రంథాలయాల పట్ల ప్రజల్లో ఆసక్తిని పెంపొందించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రంథాలయాల అభివృద్ధి, ఆధునీకరణ మరియు పాఠక సేవల మెరుగుదల కోసం జిల్లా గ్రంథాలయ పరిషత్ నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా శ్రీ ఎం.ఎస్. బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు రహీం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్ర ఏలూరు రాక

**● బి.సి. రిజర్వేషన్ కోటాపై వినతుల స్వీకరణ**



**ఏలూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** రాష్ట్ర డెడికేటెడ్ కమీషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.యస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర ఈనెల 11వ తేదీన ఏలూరులో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి రిజర్వేషన్ కోటాకు సంబంధించి వివిధ బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి అభిప్రాయాలు, వినతులను స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాష్ట్ర డెడికేటెడ్ కమీషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.యస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్ర ఈనెల 11 వతేదీ ఉదయం 10 గంటల నుండి ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో బిసి సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలతో సమావేశమై అభిప్రాయాలు, సూచనలు, వినతిపత్రాలు స్వీకరిస్తారని, కావున, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలో బీసీ వర్గాలకు చెందిన సంఘాలు లేదా అవగాహన కలిగిన వ్యక్తులు స్థానిక సంస్థలకు సంబంధించిన రిజర్వేషన్ల మదింపుకు అవసరమయిన తమ అభిప్రాయాలు, సూచనలు వినతి పత్రముల రూపంలో సంబంధిత ఆధారాలతో డెడికేటెడ్ కమిషన్ ను కోరవచ్చని కలెక్టర్ తెలియజేసారు.

# రైతులకు పారదర్శకంగా సకాలంలో ఎరువుల పంపిణీ చేయండి-జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

**● వెలగలేరు గ్రామంలోని శ్రీసాయి ఎంటర్ ప్రైజస్ ఎరువుల దుకాణంలో ఎరువుల పంపిణీని పర్యవేక్షించిన ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ ● ఏపిఎఐఎంఎస్ యాప్ లక్ష్యాలు,కలిగే ప్రయోజ నాలను రైతులకు వివరించిన కలెక్టర్ లక్ష్మీశ**





**జి.కొండూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** ఏపిఎఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పారదర్శకంగా సకాలంలో ఎరువుల పంపిణీ చేయాలని ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. జి.కొండూరు మండల పరిధిలోని వెలగలేరు గ్రామంలో శ్రీసాయి ఎంటర్ ప్రైజస్ ఎరువుల దుకాణంలో సోమవారం కలెక్టర్ లక్ష్మీశ ఎరువుల పంపిణీని పర్యవేక్షించా రు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో, పారదర్శకంగా మరియు సమర్థవం తంగా యూరియా, డీఏపీ ఎరువులు అందించేం దుకు ఏపిఎఐఎంఎస్(ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మానేజ్మెంట్ సిస్టం)ద్వారా ఎరువుల పంపిణీ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ విధానం ద్వారా అర్హులైన రైతులకు వారికి ఉన్న కమతాలలో వేసిన పంటలకు మాత్రమే సబ్సిడీ ఎరువులు చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఎరువుల దుర్వినియోగం మరియు అక్రమ మళ్లింపులను నివారించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా రైతులకు ఏపిఎఐఎంఎస్ యాప్ ముఖ్యమైన లక్ష్యాలను కలెక్టర్ వివరించారు.రైతుల డిజిటల్ నమోదు మరియు ధృవీకరణ,పంటల విస్తీర్ణం, అవసరాల ఆధారంగా ఎరువుల కేటాయింపు,రైతు సేవా కేంద్రాలు మరియు ఎరువుల డీలర్ల అనుసంధా నం,ఎరువుల నిల్వలు, అమ్మకాలు మరియు పంపిణీపై రియల్టైమ్ పర్యవేక్షణ,ఎరువుల సరఫరా గొలుసుపై పూర్తి స్థాయి ట్రాకింగ్ వ్యవస్థ, వ్యవసాయ శాఖ అధికారులకు డిజిటల్ నివేదిక లు, పర్యవేక్షణ సౌకర్యం,పారదర్శకత కోసం సమగ్ర డేటా నిర్వహణ వ్యవస్థ ఉంటుందన్నారు. అలాగే ఏపిఎఐఎంఎస్ యాప్ వలన రైతులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు.ఈ యాప్ ద్వారా అర్హులైన రైతులకు ఎరువులు సులభంగా మరియు సకాలంలో అందుబాటు లోకి వస్తాయన్నారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ నివారించడం సాధ్యమవుతుంద న్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందన్నారు.అలాగే సబ్సిడీ ఎరువుల దుర్వినియోగాన్ని అరికట్టవ చ్చు అని రైతులకు వివరించారు.అధీకృత డీలర్లు మరియు ప్రధమిక సహకారసంఘాల వారు ఏపిఎఐఎంఎస్ యాప్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. యమ్. ఎఫ్. విజయ కుమారి, జి.కొండూరు తహశీల్దార్ రిబ్కా రాణి, జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి కె.చిన సూరిబాబు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేసిన విశ్రాంతి ఉపాధ్యాయుడు



**కంకిపాడు,జూన్ 9 (వార్తాప్రభ) :** కంకిపాడు మండలం కుందేరు గ్రామంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జుజ్జువరపు సత్య వేదం తన భార్య కీర్తిశేషురాలు మార్గరెట్ రోజ్ జ్ఞాపకార్థము ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణులైన 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున లక్ష పదివేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ సందర్భంగా సత్య వేదం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను అర్పరచుకొని సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించి ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. ఇంటర్లో 12 మంది విద్యార్థులలో మట్ట సుజ్ఞాన జ్యోతి 970 మార్కులు, కొడాలి కావ్య 904 మార్కులు, ఎర్రగుంట సుశీల దేవి 878 మార్కులు, బోకినాల మధుప్రియ 843 మార్కులు, కలపాల పల్లవి 785 మార్కులు, ఉప్పులేటి దేవి కుమారి 703 మార్కులు సాదించారు.పదవ తరగతిలో పదిమంది విద్యార్థులకు గాను ఇందుపల్లి దీపిక 530 మార్కులు, గోగులముడి గాయత్రి 521 మార్కులు, కర్ర భానుప్రియ 426 మార్కులు సాదించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దేవరపల్లి సాహెబ్, బొమ్మరెడ్డి.కోటిరెడ్డి, వై సుందర్ రావు, జె.నాగేశ్వరరావు, ఎం.ఏసు పాదం, డేవిడ్ లివింగ్స్టన్, జ్ఞాన ప్రభావతి, పీకా.ఇమ్మానియేలు, ఎం చిట్టిబాబు,టి.ఆది నారాయణ, కిరణ్మయి, ప్రమోద్ చక్రవర్తి , ప్రియరంజన్.చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# త్రిశంకు స్వర్గంలో గత ప్రభుత్వ నిర్మాణపు పనులు



**విస్సన్నపేట,జూన్ 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గత వైసిపి ప్రభుత్వం కొన్ని గ్రామాలలో గ్రామ సచివాలయం ఆర్.బి.కె సెంటర్లు, మరికొన్నిచోట్ల వెల్నెట్ సెంటర్లు కొన్ని నిర్మాణాలు పూర్తి నిర్మాణాలు జరగక ఆగిపోయి ఉన్నాయి. ప్రజా ప్రభుత్వం ఏదైనా ప్రభుత్వ ధనం ఒక రూపాయి పెట్టుబడి పెట్టిన దాని ప్రతిఫలాలు ప్రజలకు అందించవలసిన బాధ్యత ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రజాస్వామ్య ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు ఉంటుందనేది జగమెరిగిన సత్యం. గత ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయలు పెట్టుబడి పెట్టి నిర్మించిన నిర్మాణాలలో కొన్ని నిధులు విడుదల కాగా మరికొన్ని నిధులు నిలిచిపోవడంతో కొన్ని భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్నికల కోడ్ సమయంలో వీరేశలింగం హిందూ స్మశాన వాటిక నిధులు నిలిచిపోవడంతో ఏడు లక్షల 50 వేల రూపాయలు మంజూరు కాగా నాలుగు లక్షల 50 వేల రూపాయలు పూర్తి చేయగా 1,30,000 వరకు నామినేషన్ వర్కు నిర్వహించిన బీసీ సోదరులకు అందాయి. 8 సంవత్సరాలుగా నిధులు మంజూరై ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి కావాల్సిన పనులు నాటి వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో అధికారుల అలసత్వంతో వర్షాలు పడితే శవ దహనం నిలిచిపోయే పరిస్థితిలో నేటి దుస్థితి ఉన్నది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి శవ దహన సంస్కరణలకు సౌకర్యవంతంగా మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు. గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికల రానున్న దృశ్య వీరేశలింగం హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి చేయూత అందించాలని మౌలిక వసతులు కల్పించాలని సర్వత్ర వినిపిస్తుంది.

# నవధాన్యాలు సాగుతో రైతన్నల జీవితాలు బాగుచేద్దాం-మోర్ల వెంకట రోశాలు



**జి.కొండూరు,జూన్ 9 (వార్తాప్రభ) :** నవధాన్యాలు సాగుతో రైతన్నల జీవితాలు బాగుచేద్దామని చంద్రగూడెం పిఏసిఎస్ చైర్మన్ మోర్ల వెంకట రోశాలు పేర్కొన్నారు.మైలవరం మండలం చంద్రగూడెం గ్రామ శివారు జంగాలపల్లి గ్రామంలో సొసైటీ ప్రసిడెంట్ మోర్ల వెంకట రోశాలు గ్రామ సెక్రటరీ సమక్షంలో మంగళవారం 18 రకాల విత్తనాలు కలిపి పి ఎం డి ఎస్ కిట్లు తయారు చేశారు.ప్రతి ఒక్కరైతు పి ఎం డి ఎస్ వేసుకొని ఖర్చులు తగించి, దిగుబడులు పెంచుకోవాలని రోశాలు రైతు లకు సూచించారు. నిస్సారమైన భూమిలో పి ఎం డి ఎస్ విత్తనాలు వేయటం ద్వారానే తిరిగి యధా స్థితికి తెచ్చుకోగలమని వెల్లడించారు. ఎల్నినో ని దృష్టిలో పెట్టుకొని భూమి కోతకి గురి కాకుండ పి ఎం డి ఎస్ వేయడం వల్ల ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని తెలియజేశారు. ఒక్కోరకమైన విత్తనం ఒక్కొక్క పోషకాన్ని మొక్కలకి అందిస్తుందని, ప్రకృతి వ్యవసాయ కార్యకర్త డిఎంఎంటి శాంతికుమారి వివరించారు.పి ఎం డి ఎస్ విత్తనాలు చల్లుకోవ టానికి చాలా మంది రైతులు ముందుకు రావటం శుభ పరిణామం అని రోశాలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# చినపాండ్రాక లో పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమం...




**కృత్తివెన్ను,జూన్ 9 (వార్తాప్రభ) :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటశాల వారు స్థానిక కృతివెన్ను మండలం చినపాండ్రకా గ్రామంలో మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం యొక్క శాస్త్రవేత్త డా.బి. నవీన్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు పొలం సంరక్షణ ప్రచార కార్యక్రమం (ఖేత్ బాచావో అభియాన్) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రసాయన ఎరువులతో పాటు పచ్చి రొట్ట ఎరువులు సేంద్రీయ ఎరువులు మరియు జీవన ఎరువులు వినియోగించు విధానముపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అంతేకాకుండా పచ్చి రొట్ట ఎరువులు పశువుల ఎరువు వేయడం వలన నేలలో సేంద్రీయ కర్బనం శాతం పెరుగుతుందని జీవన ఎరువులు వివిధ పంటలలో తక్కువ ఖర్చుతో వరి, మినుము కూరగాయ మొక్కలకు మరియు ఇతర పంటలకు వినియోగించుకోవచ్చునని తద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతాయని తద్వారా నేలలో ఉన్న పోషకాలు కరిగి మొక్కలకు పోషకాలు అందించడం మరియు భూమి సారశీ పెరగడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డా. నవీన్ ఎ డి ఎ ఎ న్ రమాదేవి మండల వ్యవసాయ అధికారి పి మాధురికిరణ్ వి.ఎ.ఎ మరియు రైతులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు ప్రభుత్వం అధికారికంగా స్థలాన్ని కేటాయించాలి.

● జవహర్ నగర్ బీసీల సంక్షేమం కోసం బీసీ భవన్ స్థలాన్ని కేటాయించాలి. ● తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక నాయకులు.



**జవహర్ నగర్, జూన్ 9:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ లో అధిక సంఖ్యలో ఉన్న బీసీల అభ్యున్నతికి, బీసీల అభివృద్ధికి, బీసీల ఆత్మగౌరవానికి,ఉద్యమానికి, జ్ఞానాన్ని పంచుకోవడానికి , బీసీ కమ్యూనిటీ హాల్ స్థలంకేటాయించగలరని మంగళవారం రోజున. బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కీసర ఆర్డీవో కార్యాలయంలో, మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్లో మరియుకాప్రా తాహసిల్దార్ మతిన్ ను కలసి బీసీ భవన్ కు మరియు బీసీల ఆరాధ్య దైవం, సామాజిక విప్లవ పితామహులు, చదువుల తల్లి, క్రాంతి జ్యోతి,సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విగ్రహాలు ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కేటాయించాలని కోరినట్లు ఆ సంఘ అధ్యక్షులు మారోజు సోమాచారి తెలిపారు. అంతేకాకుండా, జవహర్ నగర్ ను ఉన్న బీసీలు మహాత్మ జ్యోతిరావు పూలేను, ఆయన గురువుశివాజీ మహారాజును ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని జవహర్ నగర్ లో ఉన్నబీసీలు అధికారంలోకి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు, ముదిరాజ్ సోమ నరసింహరావు, ప్రధాన కార్యదర్శి , శనిగారం నరసింహ, కోశాధికారి, రేగోటి సురేష్ ,కార్యదర్శిలు, అశోక్ యాదవ్, ఏ రాజు, వల్లేపు మల్లేష్, దుర్గేష్, ప్రచార కార్యదర్శి రాం బ్రహ్మచారి, కృష్ణ యాదవ్, కార్యవర్గ సభ్యులు రమేష్, హనుమంతు, రాము, తదితరులు పాల్గొన్నారు,

## మెరుగు శివకృష్ణ చొరవతో దివ్యాంగునికి కృత్రిమ కాలు అందజేత.



**జవహర్ నగర్, జూన్ 9:(వార్తా ప్రభ)**కుత్బుల్లాపూర్‌కు చెందిన దస్తగిరి ప్రమాదంలో తన కుడి కాలును కోల్పోయి చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీ పనులు చేసుకోవడంలో కూడా కష్టాలు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకున్న జవహర్ నగర్ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. దస్తగిరికి అవసరమైన సహాయం అందించేందుకు భారత్ వికాస్ పరిషత్ వికలాంగుల పునర్వసతి కేంద్రం ట్రస్ట్‌ను సంప్రదించి, కృత్రిమ కుడి కాలు (ఆర్టిఫిషియల్ రైట్ లెగ్) అందేలా చర్యలు చేపట్టారు. శివకృష్ణ చొరవతో దస్తగిరికి కృత్రిమ కాలు అందడంతో ఆయన జీవితంలో కొత్త ఆశలు చిగురించాయి. ఇకపై రోజువారీ పనులను మరింత సులభంగా నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి న్యూ శక్తి దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి టి. చిరంజీవి, జవహర్‌నగర్ బలగం టివి సీఈవో చింతల విజయ్ కుమార్, స్టార్ న్యూస్ టీవీ9 ప్రతినిధి జినుక రఘు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అలాగే భారత్ వికాస్ ట్రస్ట్ మేనేజర్ నరేంద్ర, మీడియా ప్రతినిధులు , సంధ్య, టెక్నీషియన్ రఘు, మధు, స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ, సమాజంలో ఇంకా అనేక మంది దివ్యాంగులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాలకు చెందిన దివ్యాంగులకు విద్య, ఉపాధి, వైద్యం, వివాహం వంటి అంశాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన భారత్ వికాస్ ట్రస్ట్‌కు వికలాంగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అవసరంలో ఉన్న ప్రతి దివ్యాంగుడికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని మెరుగు శివకృష్ణ పేర్కొన్నారు.

## నూతన తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు.



**జవహర్ నగర్, జూన్ 9: (వార్తా ప్రభ)** కాప్రాతహసిల్దార్ మతిన్ ను బిఆర్ఎస్ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ మతిన్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంక్షేమ పథకాలపై చర్చించారు. ప్రజలకు సేవలు మరింత సులభమయ్యేలా కృషి చేయాలని కోరారు. కాప్రా మండల అభివృద్ధికి ముఖ్యంగా జవహర్ నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మతిన్ వారితో తెలిపారు. జవహర్ నగర్ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు జవహర్ నగర్ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, నాయకులు సిద్ధులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల మ్యాపింగ్‌ను విజయవంతం చేయాలి - కలెక్టర్ రాజర్షిషా

**అదిలాబాద్ జూన్ 09 (వార్తా ప్రభ).**ఓటర్ల మ్యాపింగ్‌లో జిల్లా ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో తన ఓటును ఎస్.ఐ.ఆర్ 2002 ఎలక్టోరల్ రోల్‌కు బీఎల్ఓ, ఎంఆర్ఓల సమక్షంలో ఆయన విజయవంతంగా మ్యాపింగ్ చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,గత 2002 నాటి ఎస్.ఐ.ఆర్ సమయానికి తనకు ఓటు లేనందున,అప్పట్లో బీహార్‌లో ఉన్న తన తండ్రి,ఓటు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ (ఓటర్లు.ఈసీఐ. జిఓవి.ఐయన్.)లోని'సెర్చ్ బై ఇలెక్టర్ నేమ్'మ్యాపింగ్ ప్రక్రియకు జూన్ 24 వరకు గడువు ఉందని,ఆ తర్వాత జూన్ 25 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వచ్చి ఎన్యుమరేషన్ ఫారమ్స్ ఇచ్చే ప్రక్రియ ప్రారంభిస్తారని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలు సమైక్యంగా అభివృద్ధి చెందాలి

● ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టితే ఖబడ్దార్.
● సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ హెచ్చరిక



**హైదరాబాద్ జూన్ 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల జరుగుతున్న తెలంగాణ మరియు ఆంధ్ర వివాదాలు గా మారిన నేపథ్యంలో క్రాంతి దళ అధ్యక్షుడు పృథ్వీరాజ్ యాదవ్ ప్రజలను రెచ్చగొడుతున్నట్టు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశాడనీ, పవన్ కళ్యాణ్ మాత్రం సహనంగా ఒకవేళ భూమి కబ్జా చేసినట్లయితే తిరిగి ప్రభుత్వానికి ఇయ్యడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. దేశంలో ఎక్కడైనా పోటీ చేసే హక్కు ప్రతి ఒక్క భారత పౌరుడికి ఉందని పవన్ గుర్తు చేశాడాని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి యాదవ్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలను తీసేస్తామని, అగౌరవపరిచే విధంగా గో బ్యాక్ ఆంధ్ర... గో బ్యాక్ మార్వాడి.. అంటూ మాట్లాడుతున్న పృథ్వీరాజ్ యాదవ్ మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్నాట్లు గుంటి కుమార్ చౌదరి యాదవ్ పేర్కొన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని మళ్లీ తెలంగాణలో యెట్టి చాకిరి బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా రజాకర్ల వారసుడుగా పృథ్వీరాజ్ యాదవ్ ప్రవర్తిస్తున్నాడనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పెట్టుబడులు, రాష్ట్ర అభివృద్ధి, నిరుద్యోగ సమస్య పోవాలంటే తెలుగు రాష్ట్రాలు ఐక్యంగా అభివృద్ధి చెందాలని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షుడు గొంటి కుమార్ చౌదరి యాదవ్ స్పష్టం చేశారు. ఎన్టీ రామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మాత్రమే హైదరాబాద్ అభివృద్ధి శరవేగంగా ప్రారంభమైందని పేర్కొన్నారు. విడిపోయిన తెలుగు రాష్ట్రాలు అన్నదమ్ముల వలె అభివృద్ధి బాటలో ప్రయాణించాలే తప్ప ద్వేషాలను రెచ్చగొట్టుకోకూడదని గుంటి కుమార్ చౌదరి సూచించారు.

# మంథనిలో అరాచక రాజ్యం!!

● రాజ్యాంగం ఖూనీ...పోలీసుల వేధింపులు ● జైళ్లు సరిపోవు.. జైల్ భరోకు సిద్ధం ● మిగిలింది రెండున్నర ఏండ్లే.. గుర్తుంచుకోండి ● ఖాకీల ముసుగులో కాంగ్రెస్ ఏజెంట్లుగా మారొద్దు ● బండి రాజు ఆత్మహత్య వెనుక అసలు ద్రోహి ఎవరు? ● మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధుకర్





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** మంథని గడ్డపై పదేండ్లపాటు ప్రశాంతంగా వెల్లివిరిసిన నవ్వులను చిదిమేస్తూ, నేడు అల్లకల్లోలం సృష్టిస్తున్న అరాచక పాలనపై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉక్రోషంతో నినదించారు. "మూడు ఓట్ల దుద్దిళ్ల శ్రీధర్ అధికార దాహానికి అమాయక గుండెలు బలవుతుంటే, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాదని ఇక్కడ పోలీసుల అండతో దుద్దిళ్ల నియంతృత్వ రాజ్యాంగం నడుస్తోంది" అని ఆయన రామగుండం సీపీ కార్యాలయం సాక్షిగా ఆవేదన వ్యక్తం చేశారు. కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్‌ను అర్ధరాత్రి వేళ దొంగలా అక్రమంగా అరెస్ట్ చేయడంపై మండిపడుతూ, ఆత్మహత్య చేసుకున్న బండి రాజు మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుడిని కాపాడటానికే ఈ కుట్రలని ఆరోపణల బట్టబయలు చేశారు. బాధిత కుటుంబానికి అందాల్సిన 25 లక్షల న్యాయాన్ని తొక్కిపెట్టి, గౌడ్స్, కాపు వర్గాల మధ్య తగువులు పెట్టి హైదరాబాద్‌లో చలికాచుకుంటున్న శ్రీధర్ నైజాన్ని, ఆయనకు వత్తాసు పలుకుతున్న ఖాకీల తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. "పూదరి అరెస్ట్ చెల్లదని న్యాయదేవత రెండోసారి మొట్టికాయలు వేసినా పోలీసులకు సిగ్గు రాలేదు అని, రాహుల్ గాంధీ చేతిలో పట్టుకున్న రాజ్యాంగ బుక్కుకు మంథనిలో జరుగుతున్న ఈ దౌర్జన్యం కనిపిస్తలేదా?" అని ప్రశ్నిస్తూ, నాడు తాము పోలీసులతో కలిసి ప్రజాసేవ చేస్తే నేడు అదే పోలీసులు తమను అంతం చేయడానికి చూస్తున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. ఘాటుగా స్పందిస్తూ హాట్ కామెంట్స్ చేశారు. తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఇంకా మిగిలింది కేవలం రెండున్నర ఏండ్ల అధికారమేనని, ఆ తర్వాత ఇదే రోడ్డుపై మీ వాళ్లు ఏడ్చే రోజులు వస్తాయని హెచ్చరిస్తూ, "మమ్మల్ని అణచాలని చూస్తే జైలుభరోకు సిద్ధం, మీ జైళ్లు కూడా మా జనంతో నిండిపోతాయి కానీ మా పోరాటం ఆగదు" అని పుట్ట మధూకర్ గర్జించారు.

# ఏఐటీయూసీ రెండు కళ్ల విధానం వీడాలి!!

● ఐక్య పోరాటాలను దెబ్బతీస్తున్న గుర్తింపు సంఘం ● ఇతర సంఘాలను కలపకుండా ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం వెనుక మతలబు ఏంటి? ● వర్షాకాలంలో సమ్మె అంటే యాజమాన్యానికి లబ్ధి చేకూర్చడమే ● ఏఐటీయూసీ దిగిరాకపోతే సిఐటియు ఆధ్వర్యంలోనే 'నిరవధిక సమ్మె'కు సై ● సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి




**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణిలో ఐక్య పోరాటాలను దెబ్బతీస్తూ ఏఐటీయూసీ అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గోదావరిఖని శ్రామిక భవన్లో జరిగిన బ్రాంచ్ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నిన్నటి వరకు అందరినీ కలుపుకొని జేఏసీగా యాజమాన్యంపై పోరాడుతామని చెప్పిన ఏఐటీయూసీ, నేడు ఇతర సంఘాలను ఆహ్వానించకుండా ఒంటరిగా సమ్మె నోటీసు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏంటని డిమాండ్ చేశారు. కార్మికుల వద్ద పోరాడుతున్నట్లు నటిస్తూ, యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించే 'రెండు కళ్ల విధానాన్ని' ఏఐటీయూసీ తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. గుర్తింపు సంఘంగా గెలిచి రెండేళ్లవుతున్నా మెడికల్ బోర్డు, సొంతింటి కల, ఐటీ మాఫీ, వేజ్ బోర్డు ఒప్పందాలు, ప్రమోషన్ల వంటి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమై, కార్మికుల నుండి వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకే ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వందేళ్ల చరిత్ర గల ఏఐటీయూసీకి గతంలో ఆర్టీసీ తరహాలో అన్ని సంఘాలు కలిసికట్టుగా పోరాడితేనే విజయాలు దక్కాయన్న కనీస సత్యం తెలియదా అని ప్రశ్నించారు. ఎండాకాలంలో చేయాల్సిన సమ్మెను వదిలేసి, ఉత్పత్తిపై పెద్దగా ప్రభావం చూపని వర్షాకాలంలో సమ్మె నోటీసు ఇవ్వడం యాజమాన్యానికి లబ్ధి చేకూర్చడానికేనని కార్మికులు గ్రహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఏఐటీయూసీ తన వైఖరి మార్చుకొని అన్ని సంఘాలతో కలిసి జేఏసీ ద్వారా ఐక్య పోరాటానికి రాకపోతే, సిఐటియు ఆధ్వర్యంలోనే మిగిలిన కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని రాజారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్ష కార్యదర్శులు వంగల శివరామిరెడ్డి, మెండె శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, అనబోయిన శంకర్, జి.జనార్దన్ రెడ్డి, కొమ్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలి...

**డంపింగ్ యార్డు ఎత్తివేతకు జూలై-26న భారీ సదస్సు చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ప్రకటించిన భవిష్యత్ కార్యచరణ.**



**జవహర్ నగర్, జూన్ 9:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ కో-కన్వీనర్ల సమావేశంలో జరిగిన పలు తీర్మానాలు.రాజీలేని ప్రజాఉద్యమంగా మలిచెందుకు డంపింగ్ యార్డు ప్రభావిత జవహర్ నగర్ తోపాటు ఆయా మండల కేంద్రాల్లో సన్నాహక ప్రచారంలో భాగంగా పాదయాత్రలు కార్యక్రమం.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జవహర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి కో కన్వీనర్ల సమావేశం ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. 2026, జూన్-09, మంగళవారం రోజు, ప్రగతినగర్, జవహర్ నగర్ లో గల న్యూడెమోక్రసీ, మాస్ లైన్ నీలం రాంచద్రయ్య భవనంలో జేఏసీ కో కన్వీనర్ల సమావేశం చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మెజారిటీ కో- కన్వీనర్లు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, గడ్డం సదానందం, బిఆర్ఎస్ భాషవాని కొండల్ ముదిరాజ్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ పాషామియా, సిపిఐ టి.శంకర్, సిపిఎం టి.శివన్నారాయణ, న్యూడెమోక్రసీ అరుణ, శాంతినగర్ సుబ్రహ్మణ్యం, టి.యు.సి.ఐ. వి.ప్రవీణ్, పిఓడబ్ల్యూ(విముక్తి) సునీత, పిఓడబ్ల్యూ లక్ష్మీబాయి ఐఎఫ్టియు జేఏసీ కోశాధికారి పి.శివబాబు, టి.యు.జే.ఏ.సీ. తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, పిడిఎం చంద్రమౌళి, శాంతినగర్ సుబ్రమణ్యం, రాజీవ్ గాంధీ నగర్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం వెంకన్న, బాలాజీ నగర్ మాజీ ఉపసర్పంచ్ రావల్ కోల్ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో చేసిన పలు భవిష్యత్ తీర్మానాలను మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ నెల 15 న మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో మరియు 23న ప్రజాభవన్లో వినతిపత్రాలు సమర్పించాలని, జూలై 26 న వెయ్యి మందితో పర్యావరణ, శాస్త్రవేత్తలతో భారీ సదస్సు నిర్వాహించాలని,జూలై మొదటి వారం నుండే సన్నాహక సదస్సులో బాగంగా డంపింగ్ యార్డ్ ప్రభావిత చుట్టుపక్కల గ్రామాలు కాలనీలలో పాదయాత్రలు చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. ఆయా ప్రాంతాల స్థానిక ప్రజా ప్రతినిధులను, పార్టీ, ప్రజాసంఘాలను కలిసి, డంపింగ్ యార్డును ఎత్తివేతకు జరిగే ప్రజా ఆందోళనలలో బాగస్వాములు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ బాధితులు విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల జీవించే హక్కులో బాగంగా జరిగే ప్రజాస్వామిక, న్యాయమైన పోరాటానికి ప్రజాస్వామిక వాదులు, ఇతర ప్రజా రాశులు తమ సంపూర్ణ మద్దతును తెలపాలని కోరారు విజ్ఞప్తి చేశారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఢిల్లీలో మోగిన దళిత క్రిస్టియన్ల హక్కుల గళం!!

● ఎస్సీ హోదా సాధనే ఏకైక లక్ష్యంగా కదలిక
● దేశ రాజధానిలో బిఆర్ఎస్ నేతల కీలక అడుగు
● జస్టిస్ కె.జి.బాలకృష్ణన్‌తో బిఆర్ఎస్ ప్రతినిధుల భావోద్వేగ భేటీ ● వద్దిరాజు రవిచంద్ర, కొప్పుల ఈశ్వర్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో సమగ్ర నివేదిక





**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 9 (వార్తాప్రభ ప్రతినిధి)** దశాబ్దాలుగా సామాజిక వివక్షతో నలిగిపోతూ, తమ హక్కుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న దళిత క్రిస్టియన్ల గుండె చప్పుడు నేడు దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో బలంగా ప్రతిధ్వనించింది. సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడి, దళిత సమానత్వాన్ని కోల్పోయి అగాధంలో కొట్టుమిట్టాడుతున్న తమ తోబుట్టువుల బాధను పంచుకుంటూ.. వారికి ఎలాగైనా ఎస్సీ హోదా కల్పించాలనే ఒకే ఒక్క పవిత్ర ఆశయంతో జాతీయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్‌ను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందం కలవడం భావోద్వేగభరితంగా సాగింది. తరతరాల అణచివేతకు గురైన ఆ పేద బతుకుల్లో వెలుగులు నింపాలనే ఆర్తితో, వారి ప్రధాన డిమాండ్‌ను కళ్ళకు కట్టేలా వివరిస్తూ.. ఈ అంశానికి సంబంధించిన ప్రతి కన్నీటి గాథను, పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్‌కు ప్రతినిధులు ఎంతో ఆవేదనతో అందజేశారు. ఒకవైపు కడు పేదరికం, మరోవైపు హక్కుల నిరాకరణతో అల్లాడుతున్న దళిత క్రిస్టియన్లకు రాజ్యాంగబద్ధమైన న్యాయం జరిగితేనే వారి జీవితాల్లో నిజమైన పండుగ వస్తుందని ఈ బృందం కమిషన్ ముందు తమ వాదనను ఎంతో సెంటిమెంట్‌తో వినిపించింది. ఈ చారిత్రాత్మక హృదయపూర్వక సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ వంటి నాయకులు స్వయంగా పాల్గొని ఆ నిరుపేద వర్గాల ఆశలకు, ఆకాంక్షలకు బలమైన గొంతుకగా నిలిచారు. సుదీర్ఘ కాలంగా న్యాయం కోసం తపిస్తున్న కోట్ల మంది దళిత క్రైస్తవుల కన్నీళ్లను తుడుస్తూ.. ఈ కమిషన్ భేటీ వారి భవిష్యత్తుపై కొత్త ఆశల రేఖలను, ఒక నూతన నమ్మకాన్ని చిగురింపజేసింది.

## వాటర్ లాగిన్ సమస్యను స్వయంగా పరిశీలించిన జోనల్ కమిషనర్



**శేరిలింగంపల్లి,జూన్ 9 (వార్తాప్రభ):**ఎలక్షన్ కమిషన్ కార్యాలయం సమీపంలో ఏర్పడిన వాటర్ లాగింగ్ సమస్యను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మంగళవారం పరిశీలించారు.ఉప కమిషనర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లతో కలిసి ప్రాంతాన్ని తనిఖీ చేశారు.పరిశీలనలో కాజాగూడ చెరువులోకి వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకి ఏర్పడినట్లు గుర్తించారు.వెంటనే యంత్రాల సహాయంతో అడ్డంకిని తొలగించే చర్యలు చేపట్టారు.హిటాచీ ఎక్స్‌కవేటర్‌తో పనులు నిర్వహించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించే ప్రక్రియ కొనసాగుతోంది.వర్షాల నేపథ్యంలో నీటి నిల్వలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.జోన్ పరిధిలో వర్షపు నీటి పారుదల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా జిఎం కు సన్మానం....



**కొమురం ఆసిఫాబాద్, జూన్ 9 (వార్తాప్రభ) :** శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సహజ మార్గ ధ్యాన మందిరము లోని గోలేటి అభ్యాసుల ఆధ్వర్యంలో నూతనంగా బెల్లంపల్లి ఏరియా జిఎంగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీ రమేష్ గారి కి స్వాగతం చెబుతూ మర్యాదపూర్వకంగా కలిసిన హార్ట్ఫుల్నెస్ బృందం సభ్యులు ప్రశిక్షకులు బ్రహ్మానందం ఉజ్వల్ కుమార్ బెహరా మహేందర్ రెడ్డి ఓరం కిరణ్ అప్పలరాజు రాంబాబు రాజ్ కుమార్ రామస్వామి మారిన చందర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు